RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

| | | | | | |
|---|---|---|---|---|---|
| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 168 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం,డిసెంబర్,25,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 168 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Thursday,December,25,2025 | PAGES : 8 RS : 4 /- |




## పాకిస్తాన్ కు ట్రంప్ అల్టిమేటం

న్యూయర్క్, డిసెంబర్ 24,: పాకిస్తాన్ ప్రస్తుతం విచిత్ర పరిస్థితి ఎదుర్కొంటోంది. కరవ మంటే కప్పకు కోపం.. విడవ మంటే పాముకు కోపం అన్నట్లుగా మారిపోయింది. పెద్దలు మంచివారితో స్నేహం చేయమంటారు. ఎందుకంటే తాను కూడా బాగుపడతారని, కానీ పాకిస్తాన్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్నేహితుడి భావిస్తున్నారు. అయితే పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌కు తాజాగా ఓ అల్టిమేటం జారీ చేశారు. గాజాలోని హమాస్ ఉగ్రవాదులను అంతం చేయడానికి పాకిస్తాన్ సైనికులను పంపాలని ఆదేశాలు జారీ చేశారు. కోరిలేషన్ ఆఫ్ ముస్లిం సోల్జర్స్ (సీఎంఎస్) కూటమి ఏర్పాటుతో ఈ ప్రణాళిక మరింత తీవ్రతరం అవుతోంది.పాకిస్తాన్‌లో 7 లక్షల మంది సైనికులు ఉండటం ప్రధాన కారణం.



## మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

**- బాహుబలి రాకెట్ ప్రయోజాం విజయవంతం**

**- అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్**

**తిరుపతి,తెలంగాణ దిశ :** భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూని కేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది.



## ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత

**- శిలాజ ఇంధనాల వాడకం కూడా ఓ కారణం**

**- నేను మూడ్రోజుల్లోనే ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డా**

**- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి**

న్యూఢిల్లీ, డిసెంబర్24 : దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు తన శాఖ కూడా ఒక కారణమనే విషయాన్ని అంగీకరిస్తున్నానని అన్నారు. బుధవారంనాడు ఢిల్లీలో మాజీ కేంద్ర సమాచా ర కమిషనర్ ఉదయ్ మాహూర్‌కర్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, భారతదే శం ఏటా రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధానా లను దిగుమతి చేసుకుంటోందని, ఇది కాలుష్యానికి ఒక కీలక కారణమవు తోందని అన్నారు. 'నేను ఇక్కడ రెండ్రోజులుగా ఉంటున్నాను. దీంతో ఇన్‌పెక్షన్ బారినపడ్డాను. ఢిల్లీ తీవ్ర కాలుష్యం గుప్పిట్లో ఉంది.



## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

**- లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడుల వంచుతాం**

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక**

**కరీంనగర్,తెలంగాణ దిశ :**గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.



## ఎన్నికలు ముగిశాయి.. ఇక రాజకీయాలు లేవు

**- పార్టీలు, పంతాలకు పోకుండా.. వివక్ష చూపకుండా అందర్నీ కలుపుకుని పోవాలి**

**- పక్క పార్టీ నుంచి గెలిచిండని వివక్ష చూపకండి**

**- అలా చేస్తే గ్రామాభివృద్ధి నిలిచిపోతుంది**

**- సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గ్రామ పంచాయతీల అభివ ృద్ధి విషయంలో అత్యంత కీలకమైన నిర?యాన్ని ప్రకటించారు. నారాయణపేట జిల్లా కోస్గిలో జరిగిన కొడంగల్ నియోజకవర్గ నూతన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, సర్పంచ్‌లకు, గ్రామీణ ప్రజలకు భారీ ఊరటనిచ్చే వరాలను ప్రకటించారు. ఇకపై గ్రామాలకు నిధుల కోసం ఎమ్మెల్యేలు, ఎంపీలు లేదా మంత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నేరుగా ప్రత్యేక అభివృద్ధి నిధులు అందుతాయని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ప్రతి చిన్న గ్రామ పంచాయతీకి రూ.5 లక్షలు, ప్రతి పెద్ద గ్రామ పంచాయతీకి రూ.10 లక్షలు ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సాధారణంగా వచ్చే నిధులకు ఇది అదనమని, దీనివల్ల గ్రామాల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన అభివ ృద్ధి పనులు వేగవంతం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లకు దిశానిర్దేశం చేసిన సీఎం, ఎన్నికల సమయం ముగిసినందున ఇకపై గ్రామాల్లో రాజకీయ పంతాలకు, పార్టీల వివక్షకు తావు ఉండకూడదని హితబోధ చేశారు.



## కేసీఆర్ గేర్ మార్చారా..!

**పాలమూరు జిల్లా టార్గెట్..**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**రేవంత్ పేరును ప్రస్తావించకుండానే గట్టిగానే అటాక్ చేశారు కేసీఆర్. రేవంత్ సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్‌కు చెందిన కృష్ణా జలాల వాటా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను సెంట్రిక్‌గా కేసీఆర్ ఇండైరెక్ట్‌గా రేవంత్ రెడ్డిపై సీరియస్ కామెంట్స్ చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల డీపీఆర్‌ను కేంద్రం వెనక్కి పంపితే నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారంటూ ఫైరయ్యారు. డీపీఆర్ను వెనక్కి పంపితే భూమి, ఆకాశాన్ని ఏకం చేసి లొల్లి చేయాల్సింది పోయి ప్రభుత్వం సైలెంట్‌గా ఉందని పరోక్షంగా రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు కేసీఆర్.పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన సభలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగట్టి తీరుతామ్. పెద్ద ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామ్. బహిరంగ సభలకు తాను స్వయంగా హాజరవుతానంటూ..ఇక పూర్తిస్థాయిలో రంగంలోకి దిగుతానని చెప్పకనే చెప్పారు గులాబీ బాస్. ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందాలే తప్ప.. వేరే ధ్యాసే లేదని రేవంత్ రెడ్డి సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎక్కడికక్కడ నిలదీస్తామని..అన్యాయాలపై ప్రశ్నిస్తామని హెచ్చరించారు.అయితే ఎక్కడా కేసీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును పలకలేదు. రేవంత్ పేరును ప్రస్తావించకుండానే ఓ రేంజ్‌లో విమర్శలు, ఆరోపణలు చేయడం మరోసారి సమ్‌థింగ్ స్పెషల్‌గా మారింది. ఆఖరికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరును పలికిన కేసీఆర్,రేవంత్ రెడ్డి పేరును మాత్రం పలకకపోవడం ఆసక్తికరంగా మారింది. రేవంత్ పేరును తీయకుండానే ఆయనపై కేసీఆర్ యుద్ధం ప్రకటించారన్న చర్చ సాగుతోంది.



## ఫోన్ ట్యాపింగ్ లో చిక్కులు తప్పవా..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం కీలక మలుపు తిరిగింది. విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం తన దూకుడును పెంచడంతో, ఈ వ్యవహా రం ఇప్పుడు నేరుగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రు లు కేటీఆర్, హరీష్ రావుల ముంగిట కు చేరినట్లు కనిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా ఆరోపణలు వస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఉదంతం కేవలం ఒక క్రైమ్ కేసుగానే కాకుండా, రాజకీయ భూకంపంగా మారింది. సీనియర్ ఐపీఎస్ అధికా రి సజ్జనార్ నేతృత్వంలోని సిట్ బృం దం పకడ్బందీగా ఆధారాలు సేకరిస్తోంది. ఇటీవల కీలక నిందితుడు, మాజీ నిఘా విభాగం చీఫ్ టి. ప్రభాకర్ రావు విచారణలో వెల్లడించిన అంశాలు ఇప్పుడు గులాబీ బాస్ చుట్టూ ఉచ్చు బిగించేలా ఉన్నాయి. అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే విపక్ష నేతలు, వ్యాపారవేత్తలు, చివరకు సొంత పార్టీలోని అసంతృప్త నేతల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసినట్లు దర్యాప్తులో తేలింది. ముఖ్యంగా విదేశాల నుంచి విచారణకు సహకరిస్తున్నట్లు చెబుతున్న ప్రభాకర్ రావు, అప్పటి ప్రభుత్వంలోని అగ్రనేతల సూచనల మేరకే ఈ వ్యవస్థ నడి చినట్లు కీలక సమాచారం అందించి నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయ ంలో నిధుల మళ్లింపును పర్యవేక్షిం చడానికి, ప్రతిపక్షాల వ్యూహాలను చిత్తు చేయడానికి ఈ ట్యాపింగ్ పరికరాల ను వాడినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# అనుమతులు ఏలా ఇచ్చారు....

## - పిల్లర్లు ఎందుకు కూల్చారు.... - ఏదైనా జిహెచ్ఎంసి కే సాధ్యం



**ఏఎస్ రావునగర్, డిసెంబర్ 24, (తెలంగాణ దిశ)** :కాప్రా దమ్మాయిగూడ రోడ్డులో గణపతి ఆలయం ఎదురుగా కాప్రా నాలాను అనుకొని జరుగుతున్న నిర్మాణం పిల్లర్లను బుధవారం కాప్రా సర్కిల్ అధికారులు జెసిబి సహాయంతో కూల్చివేశారు. ఈ స్థలం బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నప్పటికీ జిహెచ్ఎంసి ఎల్ బి నగర్ జోనల్ జోనల్ కార్యాలయం నుంచి జి ప్లేస్ 4 అంతస్థులకు అనుమతులు ఇచ్చారు. సర్వే నెంబర్ 395 రాజ రాజేశ్వరి కాలనీలో జరుగుతున్న ఈ నిర్మాణంపై అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి. పిల్లర్ల గుంతలు తీయక ముందే కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ కు ఫిర్యాదు చేశారు. దీంతో సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఆయన నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆదేశించారు. స్థల వివాదం తేలేవరకు నిర్మాణ పనులు చేపట్టవద్దని సదరు బిల్డర్ ను ఆదేశించారు. ఈ స్థల విషయమై వాస్తవాలు తెలియజేయాలని కోరుతూ నీటిపారుదల శాఖ, జిహెచ్ఎంసికి తహసిల్దార్ లేఖలు రాశారు. తహసిల్దార్ లేఖ మేరకు ఇరిగేషన్ అధికారులు బఫర్ జోరుగా గుర్తించారు. సమాచార హక్కు పరిరక్షణ కమిటీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు మూడు పిల్లర్లను కూల్చివేశారు. భవన నిర్మాణం విషయంలో ఎన్నో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, హైడ్రా అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ పాక్షికంగా కూల్చివేతలు చేపట్టడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయ అధికారుల ఆదేశానుసారం కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే నాలాను కాపాడే ఉద్దేశమేతోనే నిర్మాణ విషయంలో స్పందించారని పేర్కొన్నారు. గతంలో రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన వెంటనే నిర్మాణ పనులను నిలిపివేశారని ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగంగా జెసిబి వాహనాన్ని కూడా సీజ్ చేశారని తెలిపారు. అయితే జిహెచ్ఎంసి జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నాలాను ఆనుకొని ఉన్న స్థలంలో అనుమతులు ఎలా ఇచ్చారో అర్థం కావడం లేదు.

### కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని చెప్పే అధికారులు ఎలా కూల్చివేశారు...



అక్రమ నిర్మాణాలను కూల్చి వేయవద్దని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని చెప్పే అధికారులు పిల్లర్లను ఎలా కూల్చివేశారో అర్థం కావడం లేదు. నిర్మాణ అనుమతులకు నీటిపారుదల శాఖ నుంచి ఎన్ఓసి ఉందని చెబుతున్న అధికారులు ఎన్ఓసి చూపించకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. ఒకవేళ నీటిపారుదల శాఖ ఎన్ఓసి ఇచ్చి ఉంటే అదే నీటి ప్రాంతాల శాఖ ప్రస్తుతం బఫర్ లోకి వస్తుందని ఎలా ధృవీకరించిందో అంతు పట్టడం లేదు. ఇలాంటి అనేక అనుమానాల మధ్య బఫర్ జోన్ లో నిర్మిస్తున్న ఈ నిర్మాణం పై సమగ్ర విచారణ జరపాలని గగన్ కుమార్ డిమాండ్ చేశారు.

# క్రిస్మస్ పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి

## - మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24, (తెలంగాణ దిశ)** :యేసుక్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గురువారం క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జీసస్ జన్మదినాన్ని క్రైస్తవులు జరుపుకొనే క్రిస్మస్ పండుగను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావిస్తారని కలెక్టరు అన్నారు. జీసస్ కరుణామయుడుగా, దయామయుడుగా ఆరాధనలు అందుకుంటున్నారని అన్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత జీవనం, శత్రువుల పట్ల సైతం క్షమా గుణం కలిగి ఉండటమే యేసుక్రీస్తు అందరికి ప్రబోధించారని, దీనిని అనుసరించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిజెపి లో చేరిక

## - కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





**శేరిలింగంపల్లి, డిసెంబర్ 24, (తెలంగాణ దిశ)** :ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవనగర్ కు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు బీజేపీలో చేరారు. బుధవారం ఆయా పార్టీలకు చెందిన నాయకులు సురేష్, రమేష్, నరేష్, రాజు, రమేష్, తనయ, శైలు, ఎం.ఆంజనేయులు, భీమ్ రాజు, ఆంజనేయులు, శ్రీను, గణేష్, మహేష్, శిరీష్, మురళి, నరసింహ, ఎలయ్య, వెంకటేష్, రాజు, హనుమంతు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చూపిందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కొనే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు. బీజేపీని నమ్మి పార్టీలో చేరిన కార్యకర్తలకు, నాయకులకు అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బిజెపి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి, కేశవ నగర్ అధ్యక్షులు లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజు, శ్రీను, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బస్తీల అభివృద్ధికి పెద్దపీట

## - కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ నేత నెమిలి అనిల్ కుమార్






**మల్లాపూర్, డిసెంబర్ 24, (తెలంగాణ దిశ)** :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో బస్తీల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో మల్లాపూర్ డివిజన్ లోని పఠాన్ బస్తీలో, బీరప్ప గడ్డ నుండి ఓల్డ్ మల్లాపూర్ వరకు డ్రైనేజీ పనులకు రూ. 22 లక్షల నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా నెమిలి అనిల్ కుమార్ మాట్లాడుతూ దశలవారీగా అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ మల్లాపూర్, బీరప్ప గడ్డ ప్రాంత బస్తీ వాసులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిజి. సుదర్శన్, మక్తాల బాలరాజ్ గౌడ్, కె. సాయి కిరణ్ గౌడ్, టి. శ్రీకాంత్ రెడ్డి, కోయగూర బాల్ రాజ్ గౌడ్, కె. రాజేష్, ఎన్ వి. కిట్టు, వి. శ్రీనివాస్, ఫసియుద్దీన్, పర్వతాలు, జానీ భాయ్, కె. సురేష్ గౌడ్, ఎం. జయంత్ గౌడ్, గడ్డం వినీష్ యాదవ్, శివ, ఫిరోజ్, రవి, నర్సింహాగౌడ్, ఆనంద్, అజీమ్, సాయి, వెంకట్, పాషా మహిళా నాయకురాళ్లు జమీలా బేగం, శైలజ గౌడ్, సోనీ గౌడ్, ఇష్రాత్ బాను తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల విందుగా విజయ హైస్కూల్ లో క్రిస్టమస్ వేడుకలు








**కాప్రా, డిసెంబర్ 24, (తెలంగాణ దిశ)** :క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని కాప్రా ఆదిత్య నగర్ లోని విజయ హైస్కూల్ లో బుధవారం చిన్నారి విద్యార్థిని, విద్యార్థులు శాంతాక్లాజ్ వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీస్తు బోధనలు, నృత్యాలు చేస్తూ ఆటపాటలతో కోలాహలంగా అలరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శనీయమని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మిఠాయిలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొప్పునూరి వీణ, ప్రధానోపాధ్యాయురాలు అద్దంకి పద్మావతి, ప్రైమరీ ఇంచార్జీ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఎస్ రావునగర్ డివిజన్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## - కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్




**ఏఎస్ రావునగర్, డిసెంబర్ 24, (తెలంగాణ దిశ)** :క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ క్రిస్టియన్ సోదరులకు, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. . జీసస్ జన్మదినాన్ని క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావిస్తారని ఆయన అన్నారు. జీసస్ కరుణామయుడుగా, దయామయుడుగా ఆరాధనలు అందుకుంటున్నారని అన్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత జీవనం, శత్రువుల పట్ల సైతం క్షమా గుణం కలిగి ఉండటమే యేసుక్రీస్తు అందరికి ప్రబోధించారని, దీనిని అనుసరించాలని ఆయన ఆకాంక్షించారు. ఏసు ప్రభువు బోధనలను అనుసరించి అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్రిస్టియన్ మైనారిటీల సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ఇప్పటికీ ఎప్పటికీ ప్రపంచంలోని మానవాళికి మార్గదర్శకమని అన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం ఆదర్శనీయమన్నారు.

# పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడిన ఇద్దరు వ్యక్తులు వీరే



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 24, (తెలంగాణ దిశ)** : హైదరాబాద్ విశ్వవిద్యాలయం (హెచ్ సీయు) గచ్చిబౌలి లో నిర్వహించిన జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ (నాన్%-%టీచింగ్) పోస్టు నియామక పరీక్ష సందర్భంగా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన ఇద్దరు అభ్యర్థులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించారు. హర్యానా రాష్ట్రానికి చెందిన అనిల్ కుమార్, సతీష్ ఇద్దరూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పరీక్షకు హాజరయ్యేందుకు వస్తున్న సందర్భంగా పథకం ప్రకారం బ్లూటూత్, మైక్ లను అమర్చుకుని వచ్చినట్లు ఇన్విజిలేటర్లు గుర్తించి యూనివర్సిటీ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఇన్విజిలేటర్ సమాచారంతో హైదరాబాద్ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు పరీక్ష సమయంలో అభ్యర్థులు అనిల్, సతీష్ ల వద్ద నిషేధిత ఎలక్ట్రానిక్ పరికరాలు మొబైల్ ఫోన్లు, మైక్రో ఫోన్లు, బ్లూటూత్ ఇయర్ ఫోన్లు లభించడంతో కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పరీక్ష రాసేటప్పుడు వాటిని ఉపయోగించినట్లు ఆరోపణలు ఉండటంతో ప్రాథమిక ఆధారాల ద్వారా నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ విధించినట్లు కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతొందని గచ్చిబౌలి సిఐ బాల్ రాజ్ తెలిపారు.



# మౌలిక వసతుల కల్పనతో ప్రజల జీవన ప్రమాణాల పెంపు

## - బిఆర్ఎస్ ఎల్ పి విప్, ఎమ్మెల్యే వివేకానంద్





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24, (తెలంగాణ దిశ)** :జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని వుడ్స్ ఎన్ క్లేవ్ నందు దాదాపు రూ. 90 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ను బిఆర్ఎస్ ఎల్ పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన, ప్రజల జీవన ప్రమాణాల పెంపు ద్వారానే అభివృద్ధి సాధ్యమని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పడుతున్న కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా జీడిమెట్ల డివిజన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, వుడ్స్ ఎన్ క్లేవ్ ప్రెసిడెంట్ శివరామ కృష్ణ, జనరల్ సెక్రెటరీ తోట భిక్షపతి, ట్రెజరర్ నర్సింహా రెడ్డి, కమిటీ సభ్యులు ఉదయ్, శ్రీహరి రెడ్డి, సురేష్, రాజేందర్ రెడ్డి, పాండురంగ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, కాలే గణేశ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కమిటీల్లో టీఎస్ జెయుకు అవకాశం కల్పించాలి

**ములుగు, డిసెంబర్ 24, (తెలంగాణ దిశ)** :అక్రిడిటేషన్ కమిటీల్లో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు)కు అవకాశం కల్పించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లి అక్రిడిటేషన్ కమిటీల్లో టీఎస్ జెయుకు అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ తెలిపారు. అదే విధంగా జర్నలిస్టుల రక్షణకు సమగ్ర రక్షణా చట్టాన్ని రూపొందించి



అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

# సంపాదకీయం

## ఆర్థిక వృద్ధిలో దూసుకెళ్తోన్న భారత్

భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం బలంగా, స్థిరంగా పెరుగుతున్నదని తాజా లెక్కలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. జీడీపీ భారీ పెరుగుదలను నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారతదేశ వృద్ధి రేటు సాధించింది. శుక్రవారం విడుదలైన తాజా అధికారిక గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 30, 2025 ముగిసే రెండవ త్రైమాసికంలో భారతదేశ స్థూల దేశీయోత్పత్తి 8.2 శాతంగా పెరుగుదల నమోదు చేసింది. భారత ఆర్థిక వ్యవస్థ సెప్టెంబర్ 2024 త్రైమాసికంలో 5.6% వృద్ధి చెందింది ఇది ఏడు త్రైమాసికాలలో అత్యల్ప రేటు. మునుపటి త్రైమాసికంలో 7.8% నుంచి కోలుకుంది. భారతదేశ రెండవ త్రైమాసిక జీడీపీ డేటా విడుదలైంది. 2025-26 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి 8.2 శాతం పెరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో వాస్తవ ధరల వద్ద జీడీపీ రూ.48.63 లక్షల కోట్లుగా అంచనా వేయడం జరిగింది. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.44.94 లక్షల కోట్లుగా ఉంది. ఇది 8.2 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో నామమాత్రపు జీడీపీ, ప్రస్తుత ధరల వద్ద జీడీపీ రూ.85.25 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.78.40 లక్షల కోట్లుగా ఉంది. ఇది 8.7 శాతం వృద్ధి రేటును చూపుతోంది.ముఖ్యంగా ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఎకో సిస్టమ్.. వేగంగా విస్తరిస్తుండడం ఈ వృద్ధికి అద్దం పడుతోంది. పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసుల, అల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ వంటి పెట్టుబడులు గత 10 ఏళ్లలో 31.24% తో పెరుగుతున్నాయి. 2015లో ఈ పెట్టుబడులు రూ. 1.54 లక్షల కోట్లు ఉండగా.. 2025లో పరాయ పెట్టుబడులు: రూ. 23.43 లక్షల కోట్లకు చేరాయి.ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ఆర్థిక పరిస్థితులు, అనిశ్చితులు పెట్టుబడిదారులను సంప్రదాయ ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి బయటకు నడిపించి, కొత్త ప్రత్యామ్నాయాల వైపు మళ్లించాయి. స్టార్టప్ వ్యవస్థాపకులు, ప్రొఫెషనల్స్, యువ పెట్టుబడిదారులు మాత్రమే కాదు? చిన్న పట్టణాల్లో కూడా ఆల్టర్నేటివ్ పెట్టుబడులపై ఆసక్తి భారీగా పెరుగుతోంది. పరిశ్రమ పదేళ్లలో 1.27 లక్ష కోట్ల నుంచి 8.37 లక్షల కోట్లకు ఎగబాకింది అంటే.. ఎంత డెవలప్‌మెంట్ ఉందో అర్థం చేసుకోవచ్చు. పరిశ్రమ రంగం కూడా 49.23% తో అత్యంత వేగంగా విస్తరణ చెందింది.ఇక దేశంలో గృహ వినియోగ వంట గ్యాస్ వినియోగం కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ తాజా గణాంకాల ప్రకారం 2024?25లో దేశవ్యాప్తంగా గృహ గ్యాస్ వినియోగం 31.3 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరింది. ఇది కేవలం డిమాండ్ పెరుగుదలకే సంకేతం కాదు? సురక్షిత, శుభ్రమైన వంట ఇంధనాల వైపు దేశం మొగ్గు చూపుతున్నట్టు కూడా సూచిస్తోంది.గత ఇరవై ఏళ్లలో దేశంలో గ్యాస్ వినియోగం దాదాపు మూడు రెట్లు పెరిగింది. 2004?05లో 10.2 ఎంఎంటీ, 2013?14లో 16.3 ఉండగా.. పెద్ద ఎత్తున పెరుగుదల గత దశాబ్దంలోనే నమోదైంది. 2024?25 నాటికి వినియోగం 31.3 ఓటుకి చేరి? 2013?14తో పోలిస్తే రెండింతలకు పైగా పెరిగింది. మోదీ ప్రభుత్వం గత కొన్నేళ్లుగా గ్యాస్ కనెక్షన్ల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ముఖ్యంగా ఉజ్వల పథకం ద్వారా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు పెద్ద సంఖ్యలో వంట గ్యాస్‌ను వినియోగించడం ప్రారంభించాయి. అదనంగా దేశంలోగ్యాస్ సరఫరా వ్యవస్థ గణనీయంగా బలోపేతమైంది. రిఫైనరీ సామర్థ్యం పెరగడం, పెద్ద గోదాములు, మెరుగైన పంపిణీ నెట్వర్క్ కారణంగా గ్యాస్ రీఫిల్ అందుబాటు సులభమైంది. ఇటీవలి కాలంలో గ్యాస్ ధరలు తగ్గటం కూడా డిమాండ్‌పై ప్రభావం చూపింది.ఈ నెలలో గృహ ఎల్ పీజీ ధరల్లో మార్పు లేకపోయినా, కమర్షియల్ గ్యాస్ ధరలు మాత్రం తగ్గాయి. మూడీస్ రేటింగ్స్ 2025 లో 7 శాతం జిడిపి విస్తరణ, వచ్చే ఏడాది 6.4 శాతంతో భారతదేశం అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో వృద్ధికి సూచిక అని తెలిపింది. ప్రపంచ అనిశ్చితి మధ్య భారతదేశం దేశీయ వృద్ధి దాని ఆర్థిక స్థితిస్థాపకతను బలపరుస్తాయని మూడీస్ తెలిపింది. సెప్టెంబర్ చివరలో ఊు రేటు తగ్గింపు కారణంగా పండుగ అమ్మకాలు జోరుగా సాగడంతో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో భారతదేశ జీడీపీ వృద్ధి 7.5 శాతం, అంతకంటే ఎక్కువకు చేరుకుంటుందని ాঃఎ పరిశోధన నివేదిక అంచనా వేసింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధికి ప్రధానంగా వ్యవసాయ రంగం మంచి ప్రదర్శన, వాణిజ్యం, హోటల్, ఆర్థిక, రియల్ ఎస్టేట్ వంటి సేవలు కూడా దోహదపడ్డాయి. దేశ జీడీపీ లో గతంలో అత్యధిక వృద్ధి రేటు 2024 జనవరి-మార్చిలో 8.4 శాతంగా నమోదైంది. ఏప్రిల్-జూన్ కాలంలో చైనా జిడిపి వృద్ధి 5.2 శాతంగా ఉండటంతో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. జాతీయ గణాంకాల కార్యాలయం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, వ్యవసాయ రంగం 3.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది 2024-25 ఏప్రిల్-జూన్ కాలంలో 1.5 శాతం నుండి పెరిగింది.విడుదల చేసిన డేటా ప్రకారం, ఒక నిర్దిష్ట కాలంలో ఒక దేశ భౌగోళిక సరిహద్దులలో ఉత్పత్తి చేసిన తుది వస్తువులు, సేవల మొత్తం విలువను జీడీపీ సూచిస్తుంది. జాతీయ గణాంక కార్యాలయం (ఔూ) డేటా ప్రకారం, 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తం దేశ జీడీపీ 8.2 శాతం చొప్పున పెరిగింది.

# సెరినిటిలో ఘనంగా క్రిస్మస్, స్వయం పాలనా దినోత్సవ వేడుకలు








**నాగారం, డిసెంబర్ 24, (తెలంగాణ దిశ) :** ప్రపంచ మానవాళికి సేవాతత్పరతను, శాంతిని బోధించిన ఏసుక్రీస్తు బోధలు సర్వమానవాళికి ఆదర్శప్రాయమని సెరినిటి పాఠశాల కరస్పాండంట్ నోముల జంగిరెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణలో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధిగా కీసర మాజీ జిల్లా ప్రాదేశిక సభ్యులు ముప్పు రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను, తల్లి దండ్రులును, ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

### స్వయం పాలనాదినోత్సవం

**విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యాబోధన చేయడం, పాఠశాల నిర్వహణ చేయడం... ఆనందోత్సాహాలతో, తమ పాత్రలలో ఇమిడి పోయి కర్తవ్య నిర్వహించారు. చిన్న తనంలోనే బాధ్యతలను విజయవంతంగా నిర్వహించడం వల్ల భవిష్యత్ జీవనానికి బాగా ఉపయోగ కారంగా ఉంటుందని పాఠశాల కరస్పాండంట్ నోముల జంగిరెడ్డి తెలిపారు. ఈ రోజంతా చిన్నారుల ఆటపాటలతో, ఆనందోత్సాహంగా పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన కార్యదర్శి నోముల వసంత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.**



# సంచార్ సాథీ తోడుగానా? నీడగానా?




కేంద్ర ప్రభుత్వం సంచార్ సాథీ యాప్‌ని అన్ని ఫోన్లలో తప్పనిసరిగా ఇన్‌స్టాల్ అయి ఉండేలా తయారీదారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆ యాప్‌తో ఫోన్ ద్వారా జరిగే సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించడంతో బాటు, సకాలంలో అడ్డుకొనే అవకాశం ఉంటుందని చెప్తోంది. కొన్న ఫోన్ అసలా, నకిలీయా తెలుసుకోవడం, పోతే బ్లాక్ చెయ్యడం సులువని, అందుకొనే ఫోన్‌కాల్స్ మోసపూరితం అని గుర్తించి హెచ్చరించే వీలుంటుందని చెప్తోంది. ఈ ప్రకటన వినగానే ప్రతిపక్షాలు, కొన్ని సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సంస్థలు ఆందోళన వెలిబుచ్చాయి. ఇలా ఒక యాప్‌ని ఫోన్‌లో తప్పనిసరి చెయ్యడంలో ప్రభుత్వానికి వేరే ఉద్దేశాలు ఉన్నాయని అంటున్నాయి. పౌరులపై వారికి తెలియకుండానే నిరంతర నిఘా కోసం ఉపయోగించే అవకాశం ఉన్నట్లు చెప్తున్నాయి. ఇది ప్రజల గోప్యతా హక్కుకి భంగకరమని, వారి వివరాలన్నీ ప్రభుత్వానికి, ఇతరులకు అందుబాటులో ఉండి దుర్వినియోగానికి దారితీస్తాయని వారి వాదన. గతంలో ప్రభుత్వం, కొన్ని రాష్ట్రాలు పెగాసస్ యాప్ ద్వారా చట్టానికి వ్యతిరేకంగా కొంతమంది వ్యక్తుల సమాచారాన్ని రహస్యంగా సేకరించిన రీతిలో ఈ యాప్ ద్వారా జరగొచ్చని చెప్తున్నాయి. అయితే ప్రభుత్వం ఈ యాప్ లక్ష్యం కేవలం సైబర్ క్రైమ్ దాడుల్ని తగ్గించడం, ప్రజలకు అవగాహన పెంచడం మాత్రమే అంటుంది. అక్కర్లేదనుకుంటే ఉన్న యాప్‌ని తొలగించవచ్చని చెప్తోంది. ఏదైనా ఈ సమాచార యుగంలో సాంకేతికత రెండు వైపులా పదునున్న కత్తి. అది సక్రమంగా పని చేయాలంటే ముందు దానిపై అపోహల్ని తొలగించి, అవగాహన పెంచి ప్రజల్ని సమాయత్త పర్చాలి. బలవంతంగా రుద్దినట్లు కనబడితే అనుమానాలు పెరుగుతాయి. వాడకం తగ్గి, ఉపయోగం కూడా తగ్గిపోతుంది. సైబర్ క్రైమ్ తగ్గించడానికి ప్రభుత్వం మిగతా దారుల్ని పూర్తిగా వినియోగిస్తూ, ఈ యాప్‌పై ముందు అవగాహన కల్పించాలి. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు బాగా పెరిగిపోవడం వల్ల సుప్రీం కోర్టు వాటిపై దర్యాప్తుకై సిబిఐ కి నేరుగా ఆదేశాలివ్వాల్సి వచ్చింది. వాటిని అరికట్టడంలో ప్రభుత్వం చేయాల్సింది ఇంకా చాలా ఉంది. సంచార్ సాథీ మీకు రక్షణ, తోడు అని ప్రభుత్వం అంటుంటే, కాదు మిమ్మల్ని వెంటాడే నీడ అని ప్రతిపక్షాలు చెప్తున్నాయి. ప్రజలకు మాత్రం అయోమయంగా ఉంది. పూర్తి సమాచారం అవసరం.

# హ్యాపీ క్రిస్మస్... మేరీ క్రిస్మస్

**- ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను, క్షమాగుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. పర్వదినం క్రిస్టియన్ సోదరుల అందరికి శుభం చేకూరాలని, కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.

– (ఉప్పల్, తెలంగాణ దిశ)

# క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు




అమరావతి, : రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలను కేటాయించారు. అందులో రెండు ఎకరాల్లో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్(ఎక్యూసిసి) ఏర్పాటు చేయనున్నారు. ఇది జాతీయ సాంకేతిక భవిష్యత్ కేంద్రంగా మారనుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాయపూడి పరిధిలోని సీఆర్‌ఎ ప్రధాన కార్యాలయానికి ఉత్తరభాగంలో సీడ్ యాక్సెస్రోడ్డు అవతల దీనిని నిర్మించనున్నారు. క్వాంటం బిల్డింగ్ నిర్మాణం కోసం ఆసక్తి ఉన్న వారిని టెండర్ల కోసం పిలిచారు. ఈ నెల ఆరోతేదీతో టెండర్ల గడువు ముగియనుంది. ప్రాజెక్ట్ వ్యాల్యూను స్పష్టంగా పేర్కొనకపోయినా నిర్దేశిత ధరకంటే ఎవరు తక్కువకు టెండర్ వేస్తే వారికి కేటాయించేలా ప్రతిపాదనలు రూపొందించారు.ప్రస్తుతం విట్ యూనివర్సిటీలో క్వాంటం కంప్యూటర్ సెంటర్ తాత్కాలిక భవనాన్ని ఏర్పాటు చేశారు. భవిష్యత్ లో రాయపూడి వద్ద నిర్మించే శాశ్వత భవనంలోకి దీన్ని మార్చనున్నారు. అనంతరం అమరావతిని పూర్తిస్థాయి క్వాంటం సిటీగా మార్చాలనేది ప్రభుత్వ ఆలోచన. భవన నిర్మాణానికి అయ్యే ఖర్చును సీఆర్ డిఎ ఐటీ అండ్ ఈ శాఖ సంయుక్తంగా ఖర్చు చేయనున్నట్లు టెండర్లలో పేర్కొన్నారు. ప్రస్తుత భవనాన్ని ఉ ప్లస్1 అంతస్తుగా 4,201 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మెకానికల్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్, ఫైర్(ఎంఈపిఎఫ్)తో గ్రీన్ బిల్డింగ్ నిబంధనల ప్రకారం నిర్మించనున్నారు. దీనిలో గ్రౌండ్ ఫ్లోర్ 1,990 చదరపు మీటర్లు, మొదటి ఫ్లోర్ 1,996 చదరపు మీటర్లు, బేస్‌మెంట్ 210 చదరపు మీటర్లతో నిర్మించున్నారు. ఇవి కాకుండా హెడ్ రూము 109, డెక్ ఏరియా 130 చదరపు మీటర్ల విస్తీర్ణంతో ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు.భవిష్యత్తులో జాతీయస్థాయి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్గా మార్చాలనేనది ప్రతిపాదనగా ఉంది. దీనికోసం ఇటీవల క్వాంటం వర్క్‌షాపు కూడా నిర్వహించారు. టిసిఎస్, ఐబిఎంతోపాటు దేశంలో పలు ఐటి కంపెనీల ప్రతినిధులనూ దీనికి ఆహ్వానించారు. ఇందులో భాగంగా బిబిఎం 150 క్యూబిట్ కెపాసిటీతో కంప్యూటర్ ఏర్పాటు వేసేందుకు ముందుకు వచ్చింది. టిసీఎస్ అవసరమైన సాంకేతిక నైపుణాన్ని ఇవ్వనుంది. ఎల్ అండ్ టీ నిర్మాణపరమైన అంశాల్లో భాగస్వామ్యం కానుంది. ఇలా మూడు కంపెనీలతో ఇటీవల ప్రభుత్వం ఒప్పందం. చేసుకోవడంతోపాటు క్వాంటం పాలసీని విడుదల చేసింది. వీటిలో భాగంగా క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచింది కూటమి ప్రభుత్వం.ఏపీలో క్వాంటం కంప్యూటింగ్ పై అవగాహన పెంచేందుకు 50,000 మందికి శిక్షణ ఇవ్వబోతోంది ప్రభుత్వం. అమెరికా లోని వైజర్, హైదరాబాద్ లోని క్యూబైటెక్ స్మార్ట్ సొల్యూషన్స్ కలిసి ఈ శిక్షణ ఇవ్వబోతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. డిసెంబర్ 8 నుండి ఈ ట్రైనింగ్ ప్రారంభం కానుంది.ఈ ట్రైనింగ్ మూడు పార్ట్ లుగా ఉంటుంది. ఫేజ్ 1 ట్రైనింగ్ 4 వారాలు ఉంటుంది. ఏపీ విద్యార్థులకు ఫీజ్ 500. మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంజనీరింగ్, కంప్యూటర్ కోర్సులు చదువుతున్న వారు,
ఆల్రెడీ చదువు పూర్తి చేసుకున్న వారు, ఆయా సబ్జెక్ట్ ల్లో ప్రొఫెసర్ లుగా పనిచేస్తున్న వారు ఈ కోర్స్ కోసం అప్లై చేసుకోవచ్చు. వేరే రాష్ట్రాలకు చెందిన విద్యార్థులయితే 1000 రూపాయలు, ఆల్రెడీ టీచర్స్ గా జాబ్ చేస్తున్న వారు 2000 రూపాయలు ఫీజ్ చెల్లించాల్సి ఉంటుంది. ఫేజ్ 1 లో మంచి మార్కులు తెచ్చుకున్న 3000 మందిని ఎంపిక చేసి వారికి రెండో ఫేజ్ లో శిక్షణ ఇస్తారు. ఈ ట్రైనింగ్ మొత్తం ఆన్ లైన్ లోనే ఉంటుంది.

# మాజీ పీసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున గౌడ్ వర్ధంతి సందర్భంగా నివాళులు



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 24, (తెలంగాణ దిశ):** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ పీసీసీ అధ్యక్షులు డాక్టర్ మల్లికార్జున గౌడ్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ఘనంగా నివాళులు అర్పించారు. కేంద్ర మాజీ మంత్రిగా, ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులుగా,1969 తెలంగాణ ఉద్యమ నాయకులు కీర్తిశేషులు డాక్టర్ మల్లికార్జున్ పని చేశారని గుర్తు చేశారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకుని నల్లగండ్ల గ్రామంలోని వారి (బాబాయ్)సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నారింజ మెరుగులు



ఆరోగ్యానికి తాజా పండ్లే కాదు.. వాటి తొక్కలూ ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా, నారింజ తొక్కల్లో అందానికి మెరుగులద్దే సుగుణాలు ఎన్నో ఉంటాయి. చర్మ సంరక్షణలో ఎంతగానో సహకరిస్తాయి. ఇందులోని పోషకాలు.. మచ్చలు, ముడతలను తగ్గించి, చర్మాన్ని కాంతిమంతంగా మార్చడంలో అద్భుతంగా పనిచేస్తాయి. అందుకే.. నారింజ తొక్కలను ఎన్నో రకాల సౌందర్య ఉత్పత్తుల్లో వాడుతుంటారు. అయితే, ఇంట్లోనే నారింజ తొక్కలతో సహజసిద్ధమైన బ్యూటీ ప్రొడక్ట్స్‌ను తయారుచేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం నారింజ తొక్కలను నీడలో ఆరబెట్టి.. పొడి చేసుకొని గాలి చొరబడని డబ్బాలో భద్రపరచుకోవాలి. ఒక గిన్నెలో టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడిని తీసుకోవాలి. దీనికి టమాటా రసం, పెరుగు, పాలు, ఆలివ్ ఆయిల్, తేనె.. వీటిలో దేన్నయినా టేబుల్ స్పూన్ కలపాలి.

ఈ మిశ్రమాన్ని ముఖానికి ఫేస్‌ప్యాక్‌లా వేసుకొని, 20-30 నిమిషాలు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేస్తే.. చర్మం కాంతిమంతంగా తయారవుతుంది. టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడిలో చక్కెర, తేనె, ఆలివ్ ఆయిల్ ఒక్కో టీ స్పూన్ చొప్పున తీసుకోవాలి. వీటిని బాగా కలిపి.. ముఖానికి స్క్రబ్ చేసుకుంటే.. చర్మంపై ఉండే మృతకణాలు తొలగిపోతాయి. వైట్‌హెడ్స్, బ్లాక్‌హెడ్స్‌ను నివారించడంలోనూ ఈ స్క్రబ్ సమర్థంగా పనిచేస్తుంది. చర్మం మృదువుగా మారుతుంది.

ఒక టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడిలో కొద్దిగా ముల్తానీ మట్టి, చిటికెడు పసుపు, పాలు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని.. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. జిడ్డు తొలగిపోయి, ముఖం నిగారిస్తుంది. ముఖంపై ట్యాన్‌ను తొలగించడంలోనూ ఈ పొడి ముందుంటుంది. ఒక టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడిలో.. ఒక టీస్పూన్ బియ్యం పిండి, రోజ్‌వాటర్‌ను కలపాలి. దీన్ని మెత్తటి పేస్ట్‌గా చేసి.. ముఖానికి మాస్క్‌లాగా అప్లయి చేసుకోవాలి. 10 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేసుకుంటే.. ముఖంపై ఉండే ట్యాన్ తొలగిపోతుంది.

# సిగకు అద్దాల సోకు!



పట్టులా మెరిసిపోయే కురులకు ధగధగలాడే అద్దాలు తోడైతే ఆ అందం ఎంత బాగుంటుందో అంటూ ఫ్యాషనిస్టులు చేసిన ఓ ఆలోచన అమ్మాయి సిగను తళుక్కుమనేలా చేసింది! అందుకే ఇప్పుడు మిర్రర్ బన్, మిర్రర్ హెయిర్ క్లిప్, హెయిర్ పిన్‌లు మార్కెట్లో సందడి చేస్తున్నాయి.

అసలైన అద్దాలు పొదిగిన ఈ యాక్సెసరీలు రకరకాల వెరైటీల్లో రూపొందుతున్నాయి. జడ విరబోసి, అందులోని కొన్ని వెంట్రుకలను కలుపుతూ పెట్టుకునే క్లిప్పులకు అద్దాలు, దారాలతో వర్క్ చేసి వస్తున్నవి ఒక మోడల్ అయితే, తల మీద కిరీటం పెట్టినట్టు వరుసగా అద్దాలను అమర్చి చేస్తున్నవి మరో మోడల్. పూర్తి కొప్పు వేసుకునేవారి కోసం బన్ మొత్తం పూసలు, పువ్వులతో మిర్రర్ వర్క్ చేసి వచ్చే వాటితో పాటు, క్యాజువల్‌గా ఫ్యాషన్‌గా సిగను చుట్టినా ఓ అద్దపు పిన్ను పెట్టుకునే వీలుండే వాటిదాకా ఇందులో ఎన్నెన్నో వెరైటీలు తయారవుతున్నాయి. అసలే తళుకుల్ని ఇష్టపడే అమ్మాయిలు చమక్కుమనే అద్దాల యాక్సెసరీలకు తమ ఫ్యాషన్ పెట్టెలో చోటివ్వకుండా ఉంటారా!

# కనుబొమలు చెప్పే రహస్యం



కనుబొమలు.. ముఖారవిందాన్ని మరో మెట్టు ఎక్కిస్తాయి. అందుకే, చాలామంది అందంగా కనిపించడానికి వీటిని పొందికగా తీర్చిదిద్దుకుంటారు. అయితే, కనుబొమలు.. ఆరోగ్య రహస్యాలనూ బయటపెడతాయని నిపుణులు అంటున్నారు. వెంట్రుకల మందం, పొడవుతోపాటు వాటి బలాన్ని బట్టి, మనిషి ఆరోగ్యాన్ని అంచనావేయొచ్చని అంటున్నారు. కనుబొమలు చాలా నెమ్మదిగా పెరుగుతాయి. కాబట్టి, అవి శరీరంలోని అంతర్లీన ఆరోగ్య సమస్యలను బహిర్గతం చేస్తాయట. వాటిలో మార్పులను జాగ్రత్తగా గమనిస్తే.. పలు సమస్యలను ముందే గుర్తించొచ్చని చెబుతున్నారు. కనుబొమలు సన్నబడటం, చిన్నగా, పెళుసుగా మారడం అనేది.. పోషకాహార లోపానికి సంకేతం కావచ్చు. ఆరోగ్యకరమైన వెంట్రుకల పెరుగుదలకు బయోటిన్, ఐరన్, జింక్, విటమిన్ డితోపాటు ప్రొటీన్ లాంటి పోషకాలు ఎంతో అవసరం. ఇవి లేకపోతే.. వెంట్రుకలు బలహీనపడటం, రాలిపోవడం లాంటి సమస్యలు ఎదురవుతాయి. పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం ద్వారా.. వెంట్రుకలు తిరిగి ఆరోగ్యంగా పెరగడానికి అవకాశం ఉంటుంది. హైపర్ థైరాయిడిజం ఉన్నట్లయితే.. వెంట్రుకలు పెళుసుగా మారి, ఇట్టే రాలిపోతుంటాయి. ఈ విషయాన్ని జర్నల్ ఆఫ్ క్లినికల్ అండ్ ట్రాన్స్‌లేషన్ ఎండోక్రినాలజీలో ప్రచురితమైనఅధ్యయనం వెల్లడించింది. నియంత్రించలేని హైపోథైరాయిడిజం.గణనీయమైన వెంట్రుకల నష్టానికి కారణమవుతుందని తేల్చింది. థైరాయిడ్‌కు సరైన చికిత్సతో హార్మోన్ల సమతుల్యతను పునరుద్ధరించొచ్చు. ఫలితంగా కనుబొమలు కూడా మళ్లీ పెరిగే అవకాశం ఉంటుంది. మెనోపాజ్ సమయంలో హార్మోన్లలో వచ్చే మార్పులు.. కనుబొమల సాంద్రత, పెరుగుదలపై ప్రభావం చూపుతాయి. అలసట, బరువులో హెచ్చుతగ్గులు, మానసిక స్థితిలో మార్పులు సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే.. థైరాయిడ్, హార్మోన్ల సమస్యలపై వైద్యులను సంప్రదించడం మంచిది. కనుబొమలు రాలుతున్నాయంటే.. దీర్ఘకాలిక ఒత్తిడి, ఆటో ఇమ్యూన్ పరిస్థితులు కావొచ్చు. 'అలోపేసియా అరేటా' అనే ఆటో ఇమ్యూన్ డిసీజ్.. వెంట్రుకల కుదుళ్లపై దాడి చేస్తుంది. ఫలితంగా వెంట్రుకలు రాలిపోతాయి. ఆటో ఇమ్యూన్ వ్యాధులు, హార్మోన్ల సమస్యలు.. వెంట్రుకలు, కనుబొమలపై ప్రభావం చూపుతాయని జర్నల్ ఆఫ్ డెర్మటాలజీ అండ్ క్లినికల్ రీసెర్చ్‌లో ప్రచురితమైన ఓ సమీక్ష వెల్లడించింది.

# తాజాగా ట్రై చేయండి



చాలా మంది బిజీ లైఫ్‌లో పడిపోయి ఏ రోజుకారోజు తినాల్సిన తాజా కూరగాయలు, పండ్లను వారానికి సరిపడా తీసుకొచ్చి ఫ్రిజ్‌లో నిల్వచేసుకుంటున్నారు. ఎంత ఫ్రిజ్‌లో స్టోర్ చేసినా వారం తిరిగేసరికి అవి తాజాదనం కోల్పోతాయి.

కొంతమంది కూరగాయలు తీసుకురాగానే అన్నింటినీ ఒకే ట్రేలో వేసి స్టోర్ చేస్తుంటారు. దీనివల్ల త్వరగా పాడైపోవడం ఖాయం. అలాకాకుండా ఎక్కువ రోజులపాటు కూరగాయలు పాడవకుండా తాజాగా ఉండాలంటే కొన్ని టిప్స్‌ను పాటిస్తే సరిపోతుంది.

ఐస్ క్యూబ్ ట్రేడ్: నెలల తరబడి కూరగాయలు తాజాగా ఉండాలంటే.. వాటిని కట్ చేసి ఐస్ ట్రేలో వేసి నూనె, నీరు వేసి ఫ్రీజ్ చేయండి. వీటిని మీరు కావాలనుకున్నప్పుడు డైరెక్ట్ గా వంటల్లో వేయండి. అయితే, నూనె వేసి ఫ్రీజ్ చేసినప్పుడు వంటల్లో వేసే నూనె ఎకువగా వేయకుండా జాగ్రత్తపడాలి. దీంతో ఆయిల్ ఎకువగా ఉండకుండా రుచికరంగా ఉంటుంది. తడిపిపెట్టి: కొత్తిమీర, మెంతి, పుదీనా తదితర ఆకుకూరలు నిల్వ చేయడానికి వాటి చుట్టూ పేపర్ టవల్‌ని తడిపి చుట్టండి. లేదంటే ఓ అంగుళం నీరు ఉన్న గ్లాసులో నిలువుగా పెట్టి స్టోర్ చేయండి. దీనివల్ల అవి ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కంటెయినర్స్‌లో: ఎక్కువ మొత్తంలో తీసుకునే ఆహారపదార్థాలు చాలా రోజులు నిల్వచేయాలంటే గాలి చొరబడని కంటెయినర్స్‌లో భద్రపరచాలి. ఎయిర్ కంటెయినర్స్‌లో బెర్రీస్, టమాటలు, పుట్టగొడుగులు, మసాలా దినుసులను స్టోర్ చేస్తే.. అవి చాలాకాలం మన్నుతాయి.

# యాప్స్‌తో అపాయం



ఆధునిక సాంకేతిక అన్నిరంగాల్లోనూ ఆధిపత్యం చెలాయిస్తున్నది. ప్రతి పనిలోనూ ఏదో ఒకరకంగా ఉపయోగపడుతున్నది. ముఖ్యంగా.. పిల్లల చదువులు, వినోదంతోపాటు సామాజిక కార్యకలాపాల్లోనూ 'స్మార్ట్ గ్యాడ్జెట్స్'పైనే ఆధారపడాల్సి వస్తున్నది. అదే సమయంలో.. ఈ డిజిటల్ విప్లవం పిల్లల సైబర్ భద్రతను ప్రమాదంలో పడేస్తున్నది. తల్లిదండ్రుల నిర్లక్ష్యం, అవగాహనలేమి.. ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. ప్రస్తుత డిజిటల్ యుగంలో పాఠశాలల్లోని పిల్లలకు అనేక యాప్‌లు అనివార్యమయ్యాయి. కానీ, అనుమతులను సరిగ్గా నిర్వహించకుంటే.. అవి వారి గోప్యతకు భంగం కలిగించడంతోపాటు భద్రతాపరమైన చిక్కులు తెస్తాయి. అనవసరమైన అనుమతులు డేటా ట్రాకింగ్, లక్ష్య ప్రకటనల కోసం ఉపయోగించే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో అవి వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికీ దారితీయవచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గతేడాది మనదేశంలో పిల్లలపై సైబర్ నేరాలలో 32 శాతం పెరుగుదల కనిపించిందని ఓ అధ్యయనంలో తేలింది కూడా. ఇందుకు ప్రధాన కారణం.. మొబైల్ యాప్‌లలో తెలియకుండా ఇచ్చే అనుమతులేనని అధ్యయనకారులు చెప్పుకొచ్చారు. కాబట్టి, పిల్లలు యాప్‌లను ఉపయోగించడానికి ముందు.. తల్లిదండ్రులు వాటిని సమీక్షించడం చాలా ముఖ్యమని అంటున్నారు.

ఇందుకు సంబంధించి పలు సూచనలు అందిస్తున్నారు. పిల్లల ట్యాబ్, ల్యాప్‌టాప్‌లోని యాప్స్‌లపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలి. ప్రముఖ డెవలపర్ సంస్థలు రూపొందించిన యాప్స్‌ను ఎంచుకోవాలి. లొకేషన్, కెమెరా, మైక్రోఫోన్, మీడియా ఫైల్స్ లాంటి సున్నితమైన విషయాల్లో యాక్సెస్ ఇవ్వకూడదు. అవసరమైతే తప్ప లొకేషన్ షేరింగ్‌ను ఎల్లప్పుడూ నిలిపివేయాలి. స్పష్టమైన కారణం లేకపోతే ఫొటోలు, వీడియో ఫైల్స్‌కు యాక్సెస్ ఇవ్వకపోవడమే మంచిది. ఆన్‌లైన్ భద్రతకు సంబంధించిన విషయాలపై పిల్లలతో చర్చించాలి. తద్వారా పిల్లలు అనుమానాస్పద సందేశాన్ని గుర్తించగలరు. వారి వ్యక్తిగత సమాచారాన్ని దాచిపెట్టడంపై అవగాహనతో ఉంటారు. వ్యక్తిగత సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాల గురించి పిల్లలకు బోధించాలి. చివరగా.. ఇప్పుడున్న పరిస్థితుల్లో పిల్లల్ని డిజిటల్ సాధనాలకు దూరం చేయడం దాదాపు అసాధ్యమే! కాబట్టి, వారు సాంకేతికతను సురక్షితంగా, తెలివిగా ఉపయోగిస్తున్నారని నిర్ధారించుకోవడం ముఖ్యం. ఇందుకోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉన్నది.

# నెల్లూరులో లేడీ డాన్ లు!

నెల్లూరు, : నెల్లూరు అంటే చాలా ప్రశాంతతకు మారు పేరు. చెన్నైకి సమీపంలో ఉండటంతో ఎక్కువ సంబంధాలు తమిళనాడుతోనే ఎక్కువగా ఉంటాయి. ఇక్కడ బంగారు వ్యాపారానికి పుట్టినిల్లు అని చెప్పాలి. అయితే గత రెండేళ్ల నుంచి నెల్లూరు హత్యలకు నిలయంగా మారింది. పెన్నా నదీతీరంలో ఉన్న సింహపురి వరి ధాన్యానికి ఫేమస్. అలాగే సినిమాలకు కూడా ప్రసిద్ధి.

అలాంటి నెల్లూరు నేడు నేరాలకు నిలయంగా మారింది. నార్కొటిక్స్ హబ్‌గా నెల్లూరు మారింది. హత్యలు, దోపిడిలు, గంజాయి సంస్కృతి ఇటీవల కాలంలో మరింత పెరిగింది. అసలు రౌడీషీటర్లు, లేడీ డాన్లు ఇంత మంది నెల్లూరులో ఉన్నారా? అన్న నిజం సింహపురి వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు.కొందరు రౌడీషీటర్లు జైళ్ల నుంచే గంజాయి, రౌడీయిజం ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఒడిషా నుంచి షిప్‌లో ఏపీకి గంజాయి సరఫరా అవుతుంది. అక్కడి నుంచి బైక్స్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టులో రవాణా సాగుతుంది. మూడు అంచెల్లో గంజాయి సరఫరా జరుగుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఒక్క నెల్లూరులోనే 30 మంది సప్లయర్స్ ఉన్నారని పోలీసులు గుర్?ంచారు. 300 మంది డెలివరీ బాయ్స్ నెట్‌వర్క్ తో యధేచ్ఛగా నెల్లూరులో గంజాయి విక్రయాలు జరుగుతున్నా పోలీసులు చోద్యం చూస్తున్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సీపీఎం నేత పెంచలయ్య హత్యకు 300 రూపాయల గంజాయి ప్యాకెట్ కారణం అని అంటున్నారు. పీకలు కోసే సంప్రదాయానికి కూడా నెల్లూరు రౌడీషీటర్లు తెగిస్తున్నారు.ఒంగోలులో టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య కేసులో కూడా నెల్లూరు క్రిమినల్స్ సుపారీ తీసుకుని మరీ చేశారని పోలీసులే చెబుతున్నారు. నెల్లూరు ఒకప్పుడు నిజాయితీ, నమ్మకం, ప్రేమకు పేరుపొందిన నగరం.

అయితే ఈరోజు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. డ్రగ్స్, రౌడీయిజం నెల్లూరులో జైలు నుంచే నడుస్తున్నాయి. నెల్లూరు నేరగాళ్లకు నిలయంగా మారింది. లేడీ డాన్ లు అరుణ, అరవ కామాక్షిలు నెల్లూరు నగరాన్ని శాసిస్తున్నారు. అసలు నెల్లూరులో ఇంత మంది రౌడీషీటర్లున్నా లేడీ డాన్ లు మాత్రం చక్రం తిప్పుతున్నారంటే నెల్లూరు వాసులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మాఫియా సామ్రాజ్యానికి రాణులుగా చెలామణి అవుతున్నారు. పోలీసులు ఇప్పటికైనా నెల్లూరు మాఫియా గ్యాంగ్ పై ఉక్కుపాదం మోపి మునుపటి నెల్లూరులా మార్చాలని నగర వాసులు కోరుకుంటున్నారు.

# గజం మిధ్య ! పలాయనం మిధ్య..!



ఆఫీసు నుంచి బైటపడి ఇంటి దారి పట్టేను. ఇంటి గుమ్మంలో మా పుత్రరత్నం చాలా సీరియస్‌గా "అంతా మిధ్య తలంచి చూచిన నరుండెట్లొ.." అనుకుంటూ దీక్షగా తెలుగు పద్యాన్ని చదివేస్తున్నాడు. వీడికి అసలు తెలుగు సబ్జెక్టే లేదు. ఎప్పుడన్నా "ఒరే! తెలుగు పద్యం నేర్చుకోరా" అని బతిమిలాడినా, "ఇట్ ఈజ్ టోటల్ వేస్ట్ ఆఫ్ టైమ్ డాడ్!" అనేవాడు. ఇప్పుడు వీడికేమైంది? ఆశ్చర్యపడిపోయేస్తూ గదిలోకి అడుగుపెట్టాను. ఇల్లంతా అగరుబత్తీల సుగంధ పరిమణాలు విరజిమ్ము తోంది! ఇది మరీ ఆశ్చర్యం! లోపల వంటగది లోంచి మంద్ర స్వరంతో సతీమణి కూనిరాగం వినిపించింది. ఎంత మనోజ్ఞ దృశ్యం! గదిలోకి అడుగుపెట్టాను. నాకేసి తల తిప్పి చూసి ఓ చిరునవ్వు అలవోకగా విసిరి పారేసి, "అంతా భ్రాంతియేనా, జీవితానా వెలుగింతేనా" అని బొత్తిగా ఆ సందర్భానికీ, వాతావరణానికీ అతకని పాట అందుకుంది. "ఏవైంది నీకు?" అని అడగబోయేనో లేదో, నోటి మీద వేలుంచుకుని సైలెన్స్ అన్నట్టు సైగ చేసి మా బెడ్రూం కేసి చేయి చూపించింది. వెళ్లి చూద్దును కదా! బుర్ర తిరిగిపోయింది. అక్కడ ఓ స్వామీజీ మఠం వేసుకుని కూర్చుని మౌనంగా ఏదో తీర్ధం సేవిస్తున్నాడు. అతడి పక్కన మరో ఆడ స్వామి కూడా కూర్చుని ఆమె కూడా తీర్థ సేవన సాగిస్తోంది. వాళ్ళ పాదాల దగ్గర ముగ్గురు ఉన్నారు. ఆ ముగ్గుర్లోకీ చిన్నవాడిలా ఉన్నతను దాదాపు సాష్టాంగం పడి లేవడం లేదు. తక్కిన ఇద్దరూ ఆ స్వామీజీ పాదసేవ చేస్తున్నారు. "ఎవరు వీళ్ళు? నా ఇంటికి ఎలా వచ్చేరు? ఎందుకు వచ్చేరు?" వంటి ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి అన్నట్టు నా సతీమణి నా రెక్క పుచ్చుకుని అక్కడి నుంచి ఇవతలికి హాల్లోకి లాగి కుర్చీలో కుదేసింది. చేతిలో కాఫీ కప్పు పెట్టి దానిని తాగి నేను కాస్త కుదుట బడేందుకు ప్రయత్నిస్తూంటే అప్పుడు నెమ్మదిగా చెప్పుకొచ్చింది. ఆ రోజు గుడికి వెళ్ళినప్పుడు అక్కడ ఈ స్వాములు తారసిల్లేరట. పూజారి వాళ్ళని పరిచయం చేసేడట. వారికి ఒక పగలు, ఒక రాత్రి ఆతిధ్యం ఇచ్చి సేవించుకుంటే మనం కోరుకున్నవన్నీ నెరవేరేట్టు ఆశీర్వదిస్తారట. అందుకే వెంటనే వాళ్ళని తాను ముందు మనింటికే ఆహ్వానించిందట. అదృష్టం! స్వామీజీ వెంటనే అందుకు సమ్మతించేరట. ఇక మన పంట పండినట్టేనట. ఇంతకీ వీళ్ళెక్కడి స్వాములు? అనడిగేలోపు వాళ్ళ పరిచయం కాస్తా చెప్పేసింది. పూజ్య స్వామీజీ నరేంద్ర మిధ్యా స్వామి ఆ పెద్ద స్వామి పేరు. అతడి ప్రథమ శిష్యురాలు పూజ్య నిర్మలాభ్రాంతి స్వామి చాలా మేథావి ట. కింద సేవ చేస్తున్న ముగ్గురూ మన తెలుగు స్వాములేనట. సాష్టాంగపడి వున్న ఆ స్వామి పూజ్య పవన కల్యాణ చిత్తభ్రాంతి స్వామి. ఇక ఎడమ కాలు పడుతున్నది పూజ్య చంద్ర మిధ్యా స్వామి, కుడికాలు పట్టుకున్నది పూజ్య జగన్నాటక భ్రాంతి స్వామి నట. గదిలోంచి గంట మోగింది. సతీమణి పరిగెత్తుకెళ్ళింది. చాటంత ముఖంతో బైటకొచ్చి ఐదు నిమిషాల్లో శుద్ధిగా తయారై స్వామీజీ ముందు కుటుంబం యావత్తూ కూర్చోవాలని ఆదేశం అయిందట. ఉపదేశం ఇస్తారట. గబగబాస్నానం చేసి ఓ పంచె కట్టి పైన ఓ తువ్వాలు వేసుకుని గదిలోకి వెళ్ళాను. పెద్ద స్వామీజీ రెండు కాళ్ళూ ముందుకు సాచేడు. నా సతీమణి నన్ను ఆ పాదాల మీదకి తోసింది. అప్పుడు అర్ధమై కాళ్ళకి మొక్కేను. అప్పుడు స్వామి కరుణించి చిరునవ్వు చిందించేడు. అప్పుడు నిర్మలాభ్రాంతి స్వామి గంట మోగించింది. పెద్ద స్వామి నోరిప్పేడు. "నీ వాలకం చూస్తూంటే నీకేవో సందేహాలున్నట్టు అనిపిస్తోంది. వెనకాడకుండా అడిగేరు నాయనా !" అన్నాడు. ఇక ఉండబట్టలేకపో యాను. "స్వామీ, ఏదో అజ్ఞానిని, మీ అందరి పేర్లలో భ్రాంతి లేదా మిధ్య అన్న పదాలు ఉన్నాయి. ఎందుకున్నాయో బోధపడక గింజుకుం టున్నాను. కాస్త దానిగురించి శలవియ్యండి." అని కోరేను. "నువ్వు నిజంగా సూక్ష్మబుద్ధివిరా. నీకు జ్ఞానయోగం ఉపదేశిస్తాను విను." అని ఆరంభించేడు. "ఈ ప్రపంచం అంతా కేవలం ఒక మాయ. భగవంతుడి మాయ. ఆ సంగతి బోధపడకే జీవులంతా ఆ మాయనే నిజం అనుకుని భ్రాంతి చెంది అన్ని రకాల కష్టాలకూ గురౌతున్నారు. నిజానికి ఆ కష్టాలు కూడా భ్రాంతే. నీకు వివరంగా బోధపడాలంటే శంకరాచార్యులవారి ఉదంతం చెప్పాలి. ఓసారి ఆచార్యులవారు ఆశ్ర మం ఆవరణలోని చెట్టు కింద కూర్చునివున్నప్పుడు అటుకేసి ఓ ఏనుగు వచ్చిందట." అని స్వామీజీ అనగానే మావాడు "అవును, ఆ స్టోరీ మా స్కూల్లో టీచర్ ఎప్పుడో చెప్పేశారు. అప్పటినుంచీ మాకు ఈ ర్యాంకులన్నీ ఒట్టి భ్రమే అని అర్థం అయిపోయింది." అని గబుక్కున నోటికి వచ్చినట్టు మాట్లాడేశాడు. స్వామీజీకి కోపం వచ్చిందేమో అనుకున్నాను. కాని ఆయన స్వామీజీ కదా. అందుచేత చిరునవ్వుతో నా పుత్రరత్నాన్ని అభినందించేడు. వాడు తండ్రికి తగ్గ తనయుడని అభినందించేడు. ఆ తర్వాత తన జ్ఞానబోధ కొనసాగించేడు. ఐతే ఈ సారి ఇక కథల జోలికి పోలేదు. ఓ గంట సేపు స్వామి చేసిన బోధనలను విన్నాను. తక్కిన స్వామిగణం అంతా ఆ బోధనలకు తన్మయులైపోయి (రోజూ వింటున్నా వారికి ఆ తన్మయత్వం ఎందుకొచ్చిందో మరి) ఊగుతున్నారు. ఆ తర్వాత నిర్మలాభ్రాంతి స్వామి మళ్ళీ గంట మోగించింది. అప్పుడు పెద్ద స్వామి మళ్ళీ మౌన ముద్ర దాల్చేరు. వెంటనే పవన కల్యాణ చిత్త భ్రాంతి స్వామి ఆయన కాళ్ళ మీద పడిపోయి అలాగే ఉండిపోయేడు. చంద్ర మిధ్యా స్వామి, జగన్నాటక భ్రాంతి స్వామి ఎవరి వాటా కాలును వాళ్ళు ఒత్తడం మొదలెట్టేరు. ఆ రాత్రి తెల్లారాక స్వాములంతా మా కుటుంబాన్ని ఆశీర్వదించి బైటకు వేంచేసేరు. నేను నిన్న రాత్రి బోధనల తన్మయత్వంలోనే ఉన్నాను, ఆ సరికి పక్కింటి సుబ్బారావు రోజూలాగానే చేత్తో ఓ పేపరు పట్టుకుని వొచ్చేడు. ఇన్నాళ్ళూ అతగాడినుంచి నాకు తెలియని, బోధపడని విష యాలను తెలుసుకుంటూ వుండేవాడిని.

ఈరోజు నుంచి నాకా అవస రం లేదని సుబ్బారావుకి పాపం, తెలియ దుగా. అందుకని మామూలు గానే వచ్చేసేడు. కాని మామూలుగా ఇంట్లోంచి రావలిసిన కాఫీ రాలేదు. కాస్త అయోమయంలో పడినా, సర్దుకుని పేపర్ తెరిచేడు సుబ్బారావు. "హిండెన్‌బర్గ్ రిపోర్టులో ఆరోపించినట్టు అదానీ కంపెనీలు ఏవీ ఎటువంటి అవకతవకలకూ పాల్పడలేదు అని సెబి రిపోర్టు ఇచ్చింది." అన్నాడు."ఏమిటా రిపోర్టు? ఏమా కథ?" అని నేను మా మూలుగానైతే అడగాలి. సుబ్బారావు కూడా అదే ఎక్స్‌పెక్ట్ చేసినట్టున్నా డు. కాని నేను చిరునవ్వు తో " అవును. అదంతా మిధ్య" అన్నాను. సుబ్బారావు బుర్ర తిరిగిపోయింది. కాని తమాయించుకుని 'రైతులు యూరియా వాడకం తగ్గించేస్తేనే వారికి మేలు అన్న చంద్రబాబు అని చదివేడు. 'అవును, అసలు యూరియా యేపెద్ద భ్రాంతి" అన్నాను. సుబ్బారావు నా సంగతి అర్థం కాక బుర్ర గోక్కున్నాడు. వోటర్ల లిస్టుల్లో పెద్ద సంఖ్యలో పేర్లు గల్లంతు వెనక కుట్ర ఉందని రాహుల్ గాంధీ ఆరోపణ అని చదివేడు. "అసలు వోటే మిధ్య. అది గల్లంతైందనుకోవడం మన భ్రాంతి" అన్నాను. ఇక సుబ్బారావు పేపర్‌ని మడిచిపెట్టుకుని వాళ్ళ ఇంటికి చకచకా వెళ్ళిపో యేడు. ఇంతలో నా సతీమణి వచ్చి "ఏమండీ! ఆఫీసుకి తయారు అవరా? టైమవుతోంది" అంది. "పిచ్చిదానా! ఆఫీసేవిఁటి? ఉద్యోగం ఏవిఁటి? అంతా మిధ్య అని తెలుసుకోలేకపోతున్నావు." అన్నాను.

"అవున్నాన్నా, నీఆఫీసు మాటేవిఁటో గాని నా స్కూలు మాత్రం ఖచ్చిత ంగా మిధ్యే" అని నా పుత్రరత్నం క్రికెట్ బ్యాట్ పుచ్చుకుని వీథిలోకి పరిగెత్తేడు. వాడి జ్ఞానానికి నేను ముచ్చట పడ్డాను. కాసేపు తర్వాత సతీమణి వచ్చి "నాదసరాచీర ఏం చేశారు?" అనడిగింది. "నిన్న ఒ క రోజు రోజంతా సేవ చేసినా నీకు జ్ఞానోదయం కలగలేదేవిఁటే? దసరా మిధ్య, చీర భ్రాంతి. పైగా ఆ చీరని నేను కొనితేవాలనుకోవడం డబుల్ మిధ్య, త్రిబుల్ భ్రాంతి" అన్నాను. ఆ తర్వాత ఏమైందో నాకు తెలియలేదు. మళ్ళీ తెలివి వచ్చేసరికి నేను ఏదో ఆస్పత్రిలో ఉన్నాను. కాస్సేపట్లో డాక్టర్ గారు వచ్చేరు. "ఏం సార్! ఎప్పటినుంచీ మీకిట్లా అనిపిస్తోంది?" అని అడిగేరు. "నేనిక్కడ ఎందుకు ఉన్నాను? నాకేమైం ది?ఏమిటీమాయ?" అని అడిగేను. "ఆ!అదే అదే! ఈ మాయ, భ్రాం తివంటి ఆలోచనలు ఎప్పటి నుంచి?" అని డాక్టర్ గారు మళ్ళీ అడిగేరు. "నాకు నిన్ననే జ్ఞానోదయం అయింది డాక్టరు గారూ ! నాకేమీ జబ్బు లేదు. నన్ను ఇంటికి పోనివ్వండి" అంటూ మంచం మీదనుంచి లేవబోయాను. వెంటనే ఇద్దరు దుక్కలా ఉన్న అటెండెంట్లు నన్ను కదలకుండా పట్టుకున్నారు. డాక్టరు గారు నా సతీమణితో "జబ్బు తీవ్రత ఎక్కువగా ఉందమ్మా. ముందు ఆ స్వాముల సంగతి వెంటనే తేల్చకపోతే ఇలాంటి పేషెంట్లు ఇంకా చాలామంది తయారయ్యే ప్రమా దం ఉంది. ముందు ఆ సంగతి చూడాలి. కొన్నాళ్ళు ఇతగాడిని ఇక్కడే ఉండనివ్వండి." అంటున్నాడు. "అంతా భ్రాంతి, జగన్మిధ్య, ప్రపంచ బ్యాంకే సర్వస్వం" అన్న చంద్ర మిధ్యా స్వామి పలుకులని, "అదానీ సత్యం, భారతదేశం భ్రాంతి" అన్న నరేంద్ర మిధ్యా స్వామి మంత్రాన్ని, "నరేంద్ర స్వామిని నమ్ముకో. నీకు అదే ముక్తి" అన్న జగన్నాటక భ్రాంతి స్వామి సలహాని, "సనాతనత్వం అంటే ఇదే అని తెలుసుకో" అన్న పవనకల్యాణ చిత్త భ్రాంతి స్వామి సందేశాన్ని, చివర్లో నా చెవిలో "పేదరికంభ్రాంతి, జిడిపి యే సత్యం"అన్న నిర్మాలానంద భ్రాంతి స్వామి ఉపదేశించిన మంత్రాన్ని స్మరించుకుంటూ గడిపేస్తున్నాను. మీరూ ఈ జ్ఞానాన్ని గ్రహించి దు:ఖాల నుండి బైట పడండి మరి!



## జాయింట్ వెంచర్ గా మెట్రోరైల్ ప్రాజెక్టు..

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెట్రో రైల్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడానికి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకు న్నారు. విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైల్ టెండర్లలో భాగస్వామ్యం కోసం జాయింట్ వెంచర్స్ (ఏఎ) కు అవకాశం ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. ప్రీబిడ్డింగ్ మీటింగ్ కు హాజరైన కాంట్రాక్ట్ సంస్థల నుంచి వచ్చిన వినతితో ఈ నిర్ణయం తీసుకున్నారు. వీటిలో గరిష్టంగా 3 కంపెనీలు కలసి టెండర్‌ను వేయడానికి అనుమతించనున్నారు.ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ ఎన్పీ రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో తీసుకున్న ఈ నిర్ణయాలు, ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తాయి. విశాఖ మెట్రో టె ండర్లకు అక్టోబర్ 10, విజయవాడ మెట్రో టెండర్లకు తుది గడువు విధించారు.ఇటీవల జరిగిన అధ్యయనాల ప్రకారం చిన్న చిన్న ప్యాకేజీలుగా విశాఖ, విజయవాడ మెట్రో రైలు పనులను విభజించడం వల్ల ప్రాజెక్ట్ నిర్మాణంలో ఆలస్యం జరుగుతుందని అధికా రులు భావిస్తున్నారు. దీనివల్ల నిర్మాణ వ్యయం కూడా భారీగా పెరుగు తుంది. అందువల్ల, జాయింట్ వెంచర్స్ విధానానికి అవకాశం ఇచ్చారు. ఈ మెట్రో ప్రాజెక్టులను రికార్డు టైమ్‌లో పూర్తి చేయాలని లక్ష్యంగా, పనులను పెద్ద ప్యాకేజీలుగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. మెట్రో ఫేజ్-1లో విశాఖపట్నంలో 46.23 కిలోమీటర్లు, విజయవాడలో 38 కిలోమీటర్లు మెట్రో సివిల్ పనులకు అంతర్జాతీయ స్థాయిలో టెండర్లుఆహ్వానించారు. విశాఖపట్నం మెట్రో టెండర్ల దాఖలుకు విజయవాడ టెండర్లకు తుది గడువుగా నిర్ణయించారు. జాయింట్ వెంచర్ నిర్ణయాలతో ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తవుతాయని అధికారులు భావిస్తున్నారు.విజయవాడ, విశాఖల్లో మెట్రోలకు ఏపీ ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టులను చేపట్టనున్నాయి. మొత్తం రూ.21,616 కోట్లతోవిశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల కు టెండర్లకు ఇటీవల అనుమతి ఇచ్చింది. ఇందులో భాగంగా రూ.10,118 కోట్లతో విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు, రూ.11,498 కోట్లతో విశాఖ మెట్రో రైలుకు టెండర్లు ఆహ్వానించింది. ఈ రెండు మెట్రో రైలు ప్రాజెక్టులను జాయింట్ వెంచర్స్ కు అవకాశం కల్పించింది. విశాఖ మెట్రోకు ఏపీ ప్రభుత్వ వాటాగా రూ.4,101 కోట్లు, సీఆర్డీఏ నుంచి విజయవాడ మెట్రోకు రూ. 3,497 కోట్లు ఇస్తారు. విశాఖ మెట్రోకు వీఎంఆర్డీఏ నుంచి నిధులు కేటాయిస్తారు. విజయవాడ మెట్రో రైలు పొడవు మొత్తం 66.15 కి.మీ, ఇందులో ఫేజ్-1 ప్రాజెక్టు 38.40 కిలోమీటర్లు, రెండు కారిడార్లుగా నిర్మించనున్నారు. గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ వరకు 25.95 కి.మీ ఒక కారిడార్, నెహ్రూ బస్ స్టేషన్ నుంచి పెనమలూరు వరకు 12.45 కి.మీ రెండో కారిడార్ గా నిర్మించనున్నారు. ఫేజ్-1లో మొత్తం 34 స్టేషన్లు, అన్నీ ఎలివేటెడ్‌గా ఉండనున్నాయి. విజయవాడలో 66 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ మెట్రో రైలు ప్రాజెక్టు చేపడుతున్నారు. విశాఖపట్నం మెట్రో రైలు పొడవు 76.90 కిలోమీటర్లు. ఫేజ్-1 ప్రాజెక్టు 46.23 కిలోమీటర్లు. మొత్తం 3 కారిడార్లు ఉంటుంది. స్టీల్ ప్లాంట్ జంక్షన్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 29 స్టేషన్లు, 34.40 కి.మీ మొదటి కారిడార్, గురుద్వారా నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకు 6 స్టేషన్లు 08 కి.మీ. రెండో కారిడార్. తాటిచెట్లపాలెం నుంచి చిన్న వాల్తేర్ వరకు 7 స్టేషన్లు 6.75 కి.మీ, మూడో కారిడార్ గా చేపడతారు. మొత్తం 99.75 ఎకరాల భూమి కావాలి. దీని ఖర్చు రూ.882 కోట్లుగా అంచనా. విశాఖలో 76.90 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ మెట్రో రైలు నిర్మించనున్నారు.

# వర్మ మౌనం వెనుక వ్యూహం..!



**కాకినాడ,తెలంగాణ దిశ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఏ అధికారిక కార్యక్రమా ల్లోనూ ఒక్క వర్మ తప్ప తెలుగు దేశం పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం ఎందుకు కనిపించడం లేదు. దీనికి బదులు దొరకని ప్రశ్నగా పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి కనిపిస్తోంది. మన అనే భావన ఉంటే ఎంతదూరమైనా వెళ్తాం.. తీరా అక్కడకు వెళ్లాక ఎవ్వరూ పట్టించు కోకపోతే.. కనీసం పలుకరింపునకు కూడా నోచుకోకపోతే.. అక్కడ ఇమడలేని పరిస్థితి ఎదురవుతుంది.. ఆరోజు ఏదోలా సమయం గడిపి రేపన్నాక వెళ్లేందుకు కూడా ఇష్ట పడం..సరిగ్గా ఇలానే ఉందట పిఠా పురం నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్ల పరిస్థితి. పిలవని పేరంటాని కి మనదే కదా అని వెళితే కనీస గుర్తింపు లేని చోట ఇమడలేక.. అటు బయట చెప్పుకోలేక సతమతమవుతు న్నారట పిఠాపురంలోని తెలుగు తమ్ముళ్లు. నియోజకవర్గ నాయకునితో చెప్పుకుందామంటే కొన్ని సందర్భాల్లో ఆయనకే ఏమీ తెలియని పరిస్థితి ఎదుర్కొంటున్నా రని, ఇక ఆయన మాకే న్యాయం చేస్తాడని లోలోన మధన పడిపోతున్నా రట.. పై అధిష్టానికి చెప్పుకుందామంటూ ఇదంతా కావాలనే వర్మ చేస్తున్నారా అన్న ప్రచారంతో ముందుకు అడుగు పడక తెగ ఫీల్ అయిపోతున్నారట. కేడర్ పరిస్థితి ఇలా ఉంటే ఇక టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ పరిస్థితి మరో విధంగా ఉంది. ప్రాధాన్యత లేకుండా పోయిన తెలుగు తమ్ముళ్లను సంతృప్తి పరచలేక.. మరోపక్క అధిష్టానాన్ని ప్రశ్నించలేక సంకట పరిస్థితిని ఎదుర్కొంటున్నారట. మొత్తంమీద పిఠాపురం కూటమిలో మాత్రం నివురుగప్పిన నిప్పులా ఉన్న పరిస్థితి ఎప్పుడు లావా మాదిరి ఉప్పొంగుతుందా అనేలా పరిస్థితి ఉందని అర్థం అవుతుంది..పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో తెలుగుదేశం పార్టీకి సంకట పరిస్థితి ఎదుర్కొంటుందా అన్న ప్రశ్నకు టీడీపీ కార్యకర్తలు ఔననే సమాధానం చెబుతున్నారు. ఇక్కడ జరుగుతున్నఏ అధికారిక కార్యక్రమాలకు తెలుగు తమ్ముళ్లకు ఏ కబురు ఉండటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిఠాపురంలో ఆది నుంచి టిడిపి వర్సెస్ జనసేనగానే పరిస్థితి ఉంది. తొలినాళ్లలో వర్మకు సీటు విషయంలో అలజడి రేగిన తర్వాత చంద్రబాబు హామీతో ఆయన వెనక్కి తగ్గి పవన్‌కు మద్దతు నిలిచారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాలలో పవన్ వెంటే నడుస్తోన్న వర్మ పలు సందర్భాల్లో చేదు అనుభవాల్ని ఎదుర్కొన్న పరిస్థితి కనిపించింది. అయితే తన అసహనాన్ని ఏ మాత్రం బయటపడకుండా జాగ్రత్త పడ్డ వర్మ తన వెంట ఉండే పార్టీ నాయకులకు దక్కని గౌరవంపై మాత్రం చాలా అసంతృప్తిలో ఉన్నారన్నది ఆయన అనుచరుల మాట. ఇదిలా ఉంటే నియోజకవర్గంలో మాత్రం ముందునుంచీ ఉన్నట్లే టిడిపి-జనసేన మధ్య ఎడమోహం పెడమోహంగానే ఉంది పరిస్థితి. మూడు పార్టీలు కలిసి చేసిన కార్యక్రమాల్లో కనీసం పట్టుమని పది మంది టీడీపీ నాయకులు లేని విధంగా పరిస్థితి మారింది. పదవుల పంపకాల్లో అధిష్టానమే అన్ని లెక్కలు చూస్తోందని సర్దుకు పోతున్నా.. ఆఖరికి ఎవరికి ఏ పదవి వచ్చినా సర్దుకుపోతున్నారట. ఎందుకంటే పాలనపెత్తనంలో తమకు ఎటువంటి అవకాశం ఇవ్వడం లేదన్న నిస్తేజ ంలో అసలు మాకు పదవుందా.. అని ప్రశ్నిస్తూ టిడిపి నేతలు బాహాట ంగా విమర్శిస్తున్నారు. దీనిపై వర్మ ఎన్నిసార్లు అధిష్టానం దృష్టికి తీసు కెళ్లినా ఫలితం లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లకు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.పిఠాపురం పేరు చెబితే ప్రస్తుతం పవన్ మాటే వినిపిస్తోంది. దీంతో టిడిపిని నమ్ముకున్న వారికి కేవలం టిడిపి ప్రచార కార్యక్రమాలు తప్పితే పథకాలు, వాటి అమలకు సంబంధించి అధికారికంగా కబుర్లు రావడం లేదని టిడిపి నేతలే చెబుతున్నారు. తమ అధినాయకుడు నిత్యం టెలికాన్ఫరెన్స్ లలో కబుర్లు తప్పితే తమకు ఎటువంటి అవకాశాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో పురుషోత్తపట్నం వాటర్ పంపింగ్ ప్రారంభానికి పిఠాపురం టిడిపి ఇన్‌ఛార్జి వర్మకు ఎటువంటి కబురు రాలేదు. పిఠాపురం జైగణేష్ ఆలయ ఉత్సవాలకు సంబంధించి ఛైర్మన్ అభ్యర్థిగా ఉన్న టిడిపి సీనియర్ నేత కొరుప్రోలు శ్రీనుకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా జనసేన నేతలే సమీక్ష నిర్వహించేశారు. దీనిపై కొరుప్రోలు శ్రీను సోషల్ మీడియాలో బాహాటంగానే ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అవమానంపై ఓ వీడియోను విడుదల చేశారు. పాదగయలో జరిగిన సామూహిక వరలక్ష్మి వ్రతాలకు సంబ ంధించి ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు, జనసేన నాయకులే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కానీ టిడిపి నేతలకు పిలుపు రాకపోవడంతో దీనిపైనా వారు గుర్రుగా ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే జనసేన అధికారికంగా జరిపే కార్యక్రమాలకు టిడిపికి ఎటువంటి సమాచారం ఉండకపోవడంతో టిడిపిని పూర్తిగా విస్మరించారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. పిఠాపురం టిడిపి ఇన్‌ఛార్జిగా ఉన్న వర్మ మౌనం వెనుక కారణం ఏంటి అన్న చర్చ స్థానికంగా కొనసాగుతోంది.. పార్టీ నాయకులు, కార్యకర్తలు నిత్యం తమ ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చినా కంగారు పడకండి అన్న సమాధానమే వినిపిస్తోందట.. అయితే అధిష్టానం కూడా వర్మ మాటను పట్టించుకోవడం మానేసిందా.. సమస్య నేరుగా డిప్యూటీ సీఎం పవన్‌ది కావడంతో టిడిపి అధిష్టానం లైట్ తీసుకుంటుందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది అర్థమైన వర్మ జనసేనతో సర్దుకు పోయేందుకు ట్రై చేస్తున్నారన్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. అయితే అధికారులు మాత్రం ప్రభుత్వ కార్యక్రమాలకు వర్మను పిలిచే విషయంలో కాస్త ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.

# ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు..!

రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుఉంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించా రు. భూములను ఆక్ర మించి, వరదలకు కారణమయ్యారు. బలవంతం గా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు.మళ్లీ అధికారం తమదేఅని ఎదురుచూస్తు న్నారు. ఓమూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినీతి బ యటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పు కుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రా ల్లో జగన్,కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగా యి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రా లేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడిప్రజల్లోకి రావడం లేదు. మరోమూడేళ్లు ఆగితే ..ప్రజలేమళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పు డున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకేఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూడజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలోకూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తి రుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగేఅంటున్నారు. కెసిఆర్ తరఫున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నాని వంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్యపరిశీల న చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటు న్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికా రంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించేప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుం డన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది.దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులుఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు.

## కార్పొరేషన్ నాయకుల తో అత్యవసర సమావేశం



**కరీంనగర్,తెలంగాణ దిశ :** కరీంనగర్ కార్పొరేషన్ లోని ఎజెండా రేపు నూతనంగా నియమింపబడ్డ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యంఘనంగాస్వాగతం పలకాలని ఎజెండా టు ప్రతిబూతు నుంచి 100 సంతకాల సేకరణ చేయాలని ఓట్ చోరి మీద ఈ రెండిటి మీద అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది కరీంనగర్ కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ మైనార్టీ సెల్ మహిళా కాంగ్రెస్ బీసీ సెల్ యూత్ కాంగ్రెస్ నగరంలోని నగర కాంగ్రెస్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ నాయకులు పాల్గొన్నారు

## ఎన్సీసీ శిబిర ముగింపు వేడుకలో మేజిక్ రాజా బృందం సందడి

### అలరించిన ఇంద్రజాలం, మాట్లాడే బొమ్మ ప్రదర్శనలు

**గోదావరిఖని,తెలంగాణ దిశ :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ట్రైనింగ్ కాలే జీలో డిసెంబర్ వరకు గత పది రోజులుగా నిర్వహిస్తున్న ఎన్సీసీ క్యాడెట్ లకు శిక్షణా శిబిరం ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకలలో స్థానిక కళాకారులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా బృందం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించింది. ఆనందం, ఆశ్చర్యకర ప్రదర్శనలతో నవ్వుల పువ్వులు పూయించి ంది. కరీంనగర్ కు చెందిన ఇంద్రజాలి కులు యతిరాజ్, మల్లేశం ప్రదర్శించిన ఇంద్రజాలం విద్యార్థులను సంభ్రమాశ్చర్యంలో ముంచగా.. మేజిక్ రాజా ప్రదర్శించిన మాట్లాడే బొమ్మ వారిని నవ్వుల్లో తేల్చింది. కాగడాలను కర్రలుగా, కర్రలను సిల్క్ గా మార్చడం, గాలిలోనుండి కరెన్సీ, పూలు, గొడుగులు, పావురాలను సృష్టించడం, ఇలా గంట పాటు నాన్ స్టాప్ గా సాగిన మేజిక్.. క్యాడెట్లను కనురెప్ప వేయడం మర్చిపోయేలా చేయగా.. అనంతరం మేజిక్ రాజా ప్రదర్శించిన మాట్లాడే బొమ్మ తన జోక్స్..

పంచ్ లతో పొట్టచెక్కలయ్యేలా నవ్వించింది. ఈ సందర్భంగా ఎన్సీసీ అధికారులు మాట్లాడుతూ గత పది రోజుల కఠోర శిక్షణతో అలసిపోయిన క్యాడెట్లకు ఆటవిడుపుగా చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించారని మేజిక్ రాజా బృందాన్ని అభినందించారు. అనంతరం క్యాడెట్లు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

# స్ఫూర్తి నింపిన ఉపాధ్యాయ సాంస్కృతికోత్సవాలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** నైతిక విలువలను కాపాడే బాధ్యత ఉపాధ్యాయులదే. ఉపాధ్యాయుడు ఉద్యోగి మాత్రమే కాదు, సమాజ నిర్మాత. మంచి ఉపాధ్యాయుడు ఒక సామాజిక వైద్యుడు. - ఐ.ఐ.టి రామయ్య



రాష్ట్రంలో మొట్టమొదటిసారి నర్సరావుపేటలో 'పల్నాడు బాలోత్సవం' ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ సాంస్కృతిక ఉత్సవం గొప్ప అనుభవాల్ని ఇచ్చింది. గురువులు బాలల వేలు పట్టుకుని నడుపుతూ విద్య నేర్పడం సాధారణంగా జరిగే పని. గురువుల సృజనాత్మకత పెంచితే బాలలకు సమగ్ర విద్య అందించగలుగు తారని పల్నాడు బాలోత్సవం కమిటీ ఈ ఉత్సవాన్ని తలపెట్టింది. విద్యార్థుల్లో సామాజిక విలువలు నేర్పడంలో తల్లిదండ్రుల తర్వాత టీచర్లది ముఖ్యమైన పాత్ర. నేడు ఆటపాటలతో కూడిన విద్య కనుమరుగయ్యింది. పాలకవర్గం మార్కులు, ర్యాంకులతో పాటు ఇంగ్లీష్ వ్యామోహం పెంచి, ప్రభుత్వ విద్యను ప్రణాళిక ప్రకారం బలహీన పర్చుతోంది. కార్పొరేట్ విద్యాసంస్థల అధినేతలే గత, నేటి ప్రభుత్వాలలో మంత్రులుగా ఉండటమే దీనికి తార్కాణం. కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాల రంగంలోకి ప్రవేశించాయి. ప్రైవేట్ రంగ చిన్న బడ్జెట్ స్కూళ్ళు కూడా వీరి పోటీకి తట్టుకోలేకపోతున్నాయి. పేదలకు ఉచిత విద్య అందించడం తగ్గిపోతున్నది. వీరికి ఉన్నత విద్య అందనంత దూరంలో ఉంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి కేటాయింపులు పెంచకుండా, మరొకవైపు మౌలిక అంశాలు పట్టించుకోకుండా ప్రభుత్వ విద్యను బలహీన పరుస్తున్నాయి. కరోనా కాలంలో మన రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య 46లక్షలు ఉండగా నేడు 30 లక్షలకు తగ్గింది. 40 మంది విద్యార్థుల లోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలు 26,608 ఉండటం శోచనీయం. ఈ నేపథ్యంలో గురువులకు సాంస్కృతిక ఉత్సవాలు జరపడం ద్వారా ప్రభుత్వ విద్యను కాపాడటం, బాలల్లో అభ్యుదయ, దేశభక్తి భావాలను పెంపొందించడం లక్ష్యంగా భావించాము. పేదలకు విద్య అందించడం కోసం, వారి హక్కులు సాధించడం కోసం ప్రభుత్వ, ప్రైవేటురంగ ఉపాధ్యాయుల ఐక్యత అవసరంగా ముందుకొచ్చింది. గురువులు నాట్యం చేస్తే పిల్లలు దానిని అనుకరిస్తారు. పాటలు పాడితే వారు అందుకుంటారు. బాలల్లో బెరుకు పోతుంది. సామాజిక స్పృహ, ఐక్యత, చొరవ పెరుగుతాయి. పల్నాడు బాలోత్సవం మూడవ పిల్లల పండుగకు సిద్ధమైన నేపథ్యంలో మా కమిటీ ఈ ఆలోచన చేసింది. ప్రపంచీకరణ పుణ్యమా అని నాలుగు గోడల మధ్య కెరీర్ లక్ష్యంగా పరిగెత్తే ఈ ప్రపంచంలో ఒత్తిడి ఎదుర్కొంటున్నది విద్యార్థి మాత్రమే కాదు. ఉపాధ్యాయుడు కూడా. దశాబ్దాల ఉద్యమాల ఫలితంగా ఉపాధ్యాయు లు గౌరవనీయమైన స్థానంలో ఉన్నప్పటికీ.. వారి ముందు కూడా బోలెడు సమస్యలున్నాయి. ప్రభుత్వాలు ఏవైనా.. ప్రభుత్వ బడి అనేక ప్రయోగాలకు కేంద్ర బిందువుగా మారిపోయింది. పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు యాప్ లతో సతమతమవు తున్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాల మనుగడే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులు ఉపాధ్యాయ లోకాన్ని ఆందోళనలకు గురిచేస్తున్నాయి. ఇక ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు సరేసరి. విద్యార్థుల సృజనాత్మకతకు అద్దం పట్టేలా, వారి అంతర్గత శక్తులను, ఆసక్తులను వెలికితీసేలా నిర్వహించే బాలోత్సవాలను అర్థం చేసుకోవ డంలో కూడా ఉపాధ్యాయ ఉత్సవాలు సహకరిస్తాయని భావించింది. ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి ఉత్సవాలకు చిన్న పట్టణమైన నరసరావుపేటలో విశేష స్పందన వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 20 జిల్లాల నుండి వచ్చిన ఉపాధ్యాయులకు ఆతిథ్యం ఇవ్వడంలో అందరూ సహకరించారు. మహిళా ఉపాధ్యాయులకు నరసరావుపేటలో స్థానికంగా నివాసం ఉండే మహిళా ఉపాధ్యాయులే తమ ఇళ్లలో ఆతిథ్యం ఇవ్వడం విశేషం. రాష్ట్రంలో 20 జిల్లాల నుండి వచ్చిన 500 పైగా ఉపాధ్యాయులతో సాంస్కృతిక ఉత్సవాలు మరింత శోభను సంతరించుకున్నాయి. స్థానిక ఉపాధ్యాయులు, కళాకారులు, ప్రజలతో కలిపి 1000 మంది పాల్గొన్నారు. ప్రభుత్వ బడిని కాపాడుకుందాం అంటూ నెల్లూరు కోలాట దళం ప్రదర్శిస్తే, పాడుదమా స్వేచ్ఛా గీతం అంటూ గుంటూరు జిల్లా కోలాట దళం నినదించింది. మహిళా సాధికారత మీద, సామాజిక రుగ్మతల మీద, యువ చైతన్యం మీద పల్నాడు జిల్లా ఉపాధ్యాయుల కోలాటం అందరినీ ఆకట్టుకుంది. తెనాలి ఉపాధ్యాయుల "మాయాబజార్" నాటిక ఈనాటి రాజకీయా లకు అద్దం పట్టేలా ఉంది. స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్ సౌకర్యంపై హాస్య నాటికను పల్నాడు జిల్లా ఉపాధ్యాయులు ప్రదర్శించారు. ఉగ్రవాద సమస్య మీద తిరుపతి, సత్య సాయి జిల్లాల టీచర్లు కలిసి చేసిన నాటిక, పాకాలపాడు పాఠశాల టీచర్లు ప్రదర్శించిన ఇతర నాటికలు ప్రశంసలు అందుకున్నాయి. దేశభక్తి గీతాలలో, కవితల్లో ఉపాధ్యాయుల ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. 50 సంవత్సరాలు దాటిన ఉపాధ్యాయులు శాస్త్రీయ, జానపద నృత్యాలలో తామెవ్వరికీ తీసిపోమని, వయస్సు ఓ నెంబర్ మాత్రమే అని నిరూపించేలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపన్యాసాలు, కవితలు ఇలా 15 అంశాలలో ఈ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించాం. ఉపాధ్యాయ ఉత్సవాలలో మహిళా ఉపాధ్యాయులే ఎక్కువ మంది పాల్గొనడం గమనార్హం. ఉపాధ్యాయ ఉత్సవాలకు, మూడవ బాలోత్సవానికి, రెండు కార్యక్రమాల నిర్వహణకు కలిపి పలువురు విరాళాలు అందించారు. నరసరావుపేటలో ప్రముఖులతో పాటు ఉపాధ్యాయులు కూడ నిధుల సేకరణకు సహకరించడం విశేషం. సుమారు 130 మంది ఉపాధ్యాయులు రూ.4 లక్షలు విరాళం అందించడం ప్రత్యేక అంశం.దశాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ సుబ్బరాయ నారాయణ (ఎస్.ఎస్.ఎన్) కాలేజీ ఈ ఉత్సవాలకు వేదిక కావడం మరింత శోభనిచ్చింది. కళ కళ కోసం కాదు, ప్రజల కోసం కూడ.. అన్న అభ్యుదయకర ఆలోచనా విధానానికి ఉపాధ్యాయ ఉత్సవం దర్పణం పట్టింది. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం నరసరావుపేట కేంద్రంగా పని చేస్తున్న పల్నాడు విజ్ఞాన కేంద్రం పూర్తిగా సహకరించింది.

# కొత్త స్ట్రాటజీలో వైసీపీ

**కాకినాడ,తెలంగాణ దిశ :**వచ్చే ఎన్నికలే ధ్యేయంగా రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయి. అవి చేయని ప్రయత్నం అంటూ లేదు. తెలుగుదేశం పార్టీ కూటమిలో జనసేన, బిజెపి ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే ఉంది. టిడిపి కూటమికి కాపులతో పాటు కమ్మ సామాజిక వర్గం అండగా ఉంది. మొన్నటి ఎన్నికల్లో బీసీలు సైతం అండగా నిలవడంతో కూటమి ఘనవిజయం సాధించింది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రెడ్డి సామాజిక వర్గంతో పాటు దళిత ఓటు బ్యాంకు ఉంది. అయితే ఆ రెండు సామాజిక వర్గాల్లో సైతం మొన్నటి ఎన్నికల్లో చిన్నపాటి చీలిక వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయానికి కూడా అది ఒక కారణం. అయితే ఏపీలో పెద్ద సామాజిక వర్గంగా ఉన్న కాపులు ఎవరికి మద్దతు తెలిపితే వారే విజయం సాధిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు అదే కాపు సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కాపుల్లో చీలిక తెచ్చి రాజకీయ లబ్ధి పొందాలని భావిస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే దళిత కార్డు ఒకటి బయటకు వచ్చింది. కాపులు, దళితులు కలిస్తే రాజ్యాధికారం తప్పకుండా లభిస్తుందని దళిత వర్గానికి చెందిన ఐపిఎస్ అధికారి సునీల్ కుమార్ చేసిన ప్రకటన ఇప్పుడు కొత్త చర్చకు దారితీస్తోందిదళిత మహాసభలకు సంబంధించిన కార్యక్రమం ఒకటి జరిగింది. అందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐపీఎస్ సునీల్ కుమార్ కాపులతో దళితులు చేతులు కలపాలని.. అప్పుడే కాపులకు దూరమైన రాజ్యాధికారం దక్కుతుందని ఆయన వ్యాఖ్యలు చేశారు. పనిలో పనిగా డిప్యూటీ సీఎం పదవిని జడ శ్రావణ్ కుమార్ లాంటి నేతలు తీసుకోవాలని చెప్పడం ద్వారా అసలు విషయాన్ని చెప్పేసారు.

గత కొద్ది రోజులుగా కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు జడ శ్రవణ్ కుమార్. 2024 ఎన్నికలకు ముందు శ్రావణ్ కుమార్ తెలుగుదేశానికి అనుకూలంగా ఉండేవారు. కానీ ఎన్నికల్లో సరైన ప్రాధాన్యం, ఆపై తాను కోరిన వారికి సీట్లు ఇవ్వకపోవడంతో శ్రవణ్ కుమార్ లో మార్పు వచ్చింది. క్రమేపి ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు. మరోవైపు సునీల్ కుమార్ సైతం వైసీపీ హయాంలో ఇంటలిజెన్స్ ఐజిగా పనిచేశారు. అప్పట్లో టిడిపి కూటమి నేతలను వేధించారన్న ఆరోపణలు ఉన్నాయి.

# దావోస్ బిజినెస్ ఫోరమ్ స్థాయిలో ఏర్పాట్లు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** వరల్డ్ ఫేమస్ స్పోర్ట్స్ స్టార్ మెస్సీ హైదరాబాద్ రాబోతున్నారు. ఆయనతో కలిసి ఫుట్‌బాల్ ఆడబోతున్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ఆ క్రీడా వేదికపై కూడా తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రమోట్ చెయ్యబోతున్నారు. సో, గ్లోబల్ సమిట్ కోసం గ్లోబును చుట్టెయ్యాలన్నంత కమిట్‌మెంట్‌తో నడుస్తోంది రేవంత్ సర్కార్. అందుకే, దావోస్ బిజినెస్ ఫోరమ్‌కి ఏమాత్రం తీసిపోని రీతిలో వరల్డ్ క్లాస్ ఇంటర్నేషనల్ ఈవెంట్ రేంజ్‌లో ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 500 కంపెనీల నుంచి వెయ్యి మందికి పైగా గ్లోబల్ డెలిగేట్లు కొలువుదీరే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్.. ఇదొక్కటే ప్రస్తుతానికి రేవంత్ సర్కార్ ముందున్న మేజర్ టార్గెట్. ముచ్చర్లలోని భారత్ ఫ్యూచర్ సిటీలో మరో నాలుగైదు రోజుల్లో మొదలయ్యే గ్లోబల్ సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ అంటే భవిష్యత్ భారతానికి గర్వకారణం అనేది గ్లోబల్ సమిట్ మెయిన్ థీమ్.కేంద్రం నుంచే కాదు, పొరుగు రాష్ట్రాల నుంచి కూడా గ్లోబల్ సమిట్‌కు సహకారం ఆశిస్తోంది తెలంగాణ సర్కార్. మంత్రులు స్వయంగా వెళ్లి, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్, గుజరాత్‌కి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంజాబ్-హర్యానాకు దామోదర్ రాజనర్సింహ, కర్ణాటక-తమిళనాడుకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తర ప్రదేశ్‌కు పొంగులేటి, రాజస్థాన్‌కు పొన్నం ప్రభాకర్, చత్తీస్‌గడ్‌కు కొండా సురేఖ, పశ్చిమ బెంగాల్‌కి సీతక్క, మధ్యప్రదేశ్‌కి తుమ్మల నాగేశ్వరరావు, అస్సామ్‌కి జూపల్లి కృష్ణారావు, బీహార్‌కి వివేక్ వెంకటస్వామి, ఒడిషాకి వాకిటి శ్రీహరి, హిమాచల్ ప్రదేశ్‌కి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, మహారాష్ట్రకు మొహమ్మద్ అజారుద్దీన్.. వెళ్లి ఆహ్వానపత్రాలు అందజేస్తారు. ఢిల్లీ ముఖ్యమంత్రికి, కేంద్ర మంత్రులకు, గవర్నర్లకు తెలంగాణ ఎంపీలు ఆహ్వానం అందిస్తారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవడానికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెళతారు.ఇప్పటికే అనేక మంది పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం వెళ్లింది. కేంద్ర ప్రభుత్వ పెద్దల్ని పిలవడానికి స్వయానా ముఖ్యమంత్రి రేవంతే ఢిల్లీలో మకాం వేశారు. ఇలా, వీలైనంత ఎక్కువమంది పొలిటికల్ ఐకాన్స్‌ని, కార్పొరేట్ దిగ్గజాల్ని రప్పించి సమ్మిట్‌ని సూపర్‌సక్సెస్ చేయాలన్నది టీ-సర్కార్ ఆలోచన. 2034 నాటికి వన్ ట్రిలియన్, 2047 నాటికి త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యాన్ని సాధించడానికి ఈ విజన్ డాక్యుమెం ట్‌ని రోడ్ మ్యాప్‌గా భావిస్తోంది రేవంత్ ప్రభుత్వం.ఫోర్త్‌సిటీలో గ్లోబల్ సమిట్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి శ్రీధర్‌బాబు, మూడు షిఫ్టుల్లో పనిచేసి వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దేశ, విదేశాలనుంచి వచ్చే ప్రతినిధులకు తెలంగాణ సంస్కృతిని, కళా, వారసత్వ సంపదను పరిచయం చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 5వ తేదీ సీఎం రేవంత్‌రెడ్డి సమ్మిట్ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు.

## సంకల్పం ముందు అంగవైకల్యం అడ్డురాదు జి.ఎం లు



కమాన్ పూర్: సంకల్పం ముందు అంగవైకల్యం అడ్డురాదని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు అన్నారు. సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకల్లో భాగంగా గోదావరిఖని మనో చైతన్య సంస్థ, పరిసర గ్రామాలు, పాఠశాలల నుండి హాజరైన దివ్యాంగులకు మ్యూజికల్ చైర్, త్రో బాల్ మొదలగు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ భగవంతుడు సృష్టించిన ప్రపంచంలో అందరు సమానమని, దివ్యాంగులను చిన్నచూపు చూడకూడదని అన్నారు. వివిధ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అలాగే వేడుకల్లో పాల్గొన్న దివ్యాంగులందరికి కూడా జ్ఞాపికలను అందజేశారు.

ఆ తరువాత ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమం లో భాగంగా దివ్యాంగులందరికి భోజన వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, ఏ.రామారావు, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, సీనియర్ పిఓ పి.రాజేశం, మనో చైతన్య సంస్థ ఇంచార్జ్ కృష్ణ కుమార్, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# బంగారం, వెండి ధరల్లో దూకుడు

### గరిష్టస్థాయికి చేరుకున్న ధరల పెరుగుదల బంగారంతో పోటీ పడుతున్న వెండి ధరలు




న్యూఢిల్లీ: దేశంలో పసిడి ధరలు మళ్లీ పెరిగాయి. మంగళవారం కాస్తంత తగ్గిన ధరలు మళ్లీ విజృంభించాయి. వెండి ధర కూడా రికార్డు స్థాయికి చేరింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తున్న వైనం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు కోతపై అంతకంతకూ పెరుగుతున్న ఆశలు గోల్డ్‌కు డిమాండ్ మరింతగా పెరిగేలా చేస్తున్నాయి. గుడ్ రిటర్న్ వెబ్‌సైట్ ప్రకారం, భారత్‌లో గురువారం ఉదయం 6.30 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30,590గా ఉంది. నిన్నటి రేట్‌తో పోలిస్తే ఇది రూ.720 అధికం. 22 క్యారెట్ 10 గ్రాముల గోల్డ్ రేట్ కూడా రూ. 650 మేర పెరిగి రూ.1,19,710కు చేరుకుంది. ఇక పారిశ్రామిక డిమాండ్ అధికంగా ఉండటంతో వెండి ధరలూ రికార్డు స్థాయిని తాకాయి. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,91,100 వద్ద జీవితకాల గరిష్ఠానికి చేరింది. ఏడాదిలో ఇప్పటివరకూ బంగారం ధరలు 40 శాతం మేర పెరిగాయని పరిశీలకులు చెబుతున్నారు..

వచ్చే ఏడాది కూడా గోల్డ్ రేట్స్‌లో జోరు కొనసాగుతుందని గోల్డ్‌మన్ శాక్స్ రీసెర్చ్ తాజా నివేదికలో తేలింది. కేంద్ర బ్యాంకులు భారీగా పసిడి కొనుగోళ్లకు దిగడం, నెమ్మదిస్తున్న అమెరికా ఆర్థిక వృద్ధి, బలహీనపడుతున్న డాలర్ వంటివి పుత్తడికి డిమాండ్ పెంచుతున్నా యి. ఇక అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్‌గా కొత్త వ్యక్తిని ఎంపిక చేస్తామని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో వడ్డీ రేట్ కోతపై ఆశలు మరింత పెరిగాయి. ఫలితంగా బంగారం ధరలు మరింత ఎగబాకాయి. ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధన రంగాల నుంచి డిమాండ్ విపరీతంగా ఉండటం, సరఫరాలో తగ్గుదల వెరసి వెండి ధర ఆల్ టైమ్ గరిష్ఠాన్ని తాకేలా చేశాయి. గతేడాదితో ధరలతో పోలిస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ధర ఇప్పటివరకూ సుమారు 101 శాతం మేర పెరిగింది.

# పాక్‌ను ఎగదోసే పనిలో ట్రంప్ !



ట్రంప్‌కు పిచ్చిపట్టిందని ఎవరైనా అనుకుంటే పొరపాటే.. ఎందుకంటే ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, ఆయన చర్యలు కేవలం భారత్‌ను టార్గెట్ చేస్తున్నవిగా గుర్తించాలి. భారత్ ఆర్థికంగా ఎదగడం ఒక ఎత్తయితే.. సైనికపాటవంలో అమెరికాను ధిక్కరించే స్థాయికి చేరుకుంటుందన్న భయం కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆపరేసన్ సింధూర్‌లో భారత్ సైనిక పాటవం అజేయంగా నిలిచింది. పాక్‌కు అమెరికా ఇచ్చిన యుద్ధవిమానాలను కూడా తుత్తినియలు చేసింది. ఇదే ప్రధాన కారణంగా ట్రంప్‌ను నిద్రలేకుండా చేస్తోంది. అందుకే ఇటీవల ఆయన తీసుకున్న నిర్ణయాలన్నీ భారత్‌ను ఏకాకిని చేయాలన్న బలమైన సంకల్పంతో తీసుకున్నవేనని గుర్తించాలి. అన్నింటికి మించి పాక్‌ను బూచిగా చూపి బెదిరించాలన్న ధోరణి బాగా కనిపి స్తోంది. ఇందులో భారత్‌తో సమానంగా పాక్‌ను కూడ చేర్చి రెండు అణ్వాయుధ దేశాలు అంటూ పదేపదే వ్యాఖ్యానించారు. ఇప్పుడు పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందన్నారు. దంతా కూడా పాక్‌లో పాగావేసి, అక్కడి నుంచి అవసరమైతే భారత్, చైనాలపై దాడులకు దిగాలన్న కుయక్తులు పన్ను తున్నారు. అందుకే భారత్ వ్యతిరేక చర్యలకు ట్రంప్ స్పీడ్ పెంచారు. సుంకాలు కావచ్చు.. వీసాలు కావచ్చు, అక్కడ అనధికారికంగా ఉన్నవారిని వేధించి, వెక్కరించి తిప్పిపంపడం కావచ్చు..ఉద్యోగాల్లో భారీతయులను తొలగించాలన్న డిమాండ్ కావచ్చు..ఇవన్నీ కూడా ఆపరేషన్ సింధూర్ తరవాత తీసుకున్న గట్టి నిర్ణయాలు గా చూడాలి. తాజాగా అణ్వాయుధ పరీక్షలు చేస్తామని చెప్పడం ద్వారా పాక్ కూడా అవాయుధాలు పరీక్షిస్తోందని చెప్పడం కూడా కేవలం భారత్‌ను బెదిరించే చర్య తప్ప మరోటి కాదు. ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేసే అణ్వాయుధాలు అమెరికా వద్ద ఉన్నాయని స్వయంగా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఆదివారం నాడు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక నుండి అమెరికా అణ్వాయుధాలను పరీక్షిస్తుందని, చాలా దేశాలు అణు పరీక్షలు చేస్తున్నాయని అన్నారు. తమ వద్ద అత్యుత్తమమైన అణ్వాయుధాలున్నాయని, అయినా పెంచుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. అవి ఎలా పని చేస్తున్నాయో పరీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాల వద్ద కూడా అణ్వాయుధాలున్నాయని, కాని వారు బయటకు చెప్పరని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎటువంటి పరీక్షలు అమెరికా చేయలేదన్నారు. వారు అణు పరీక్షలు చేస్తున్నప్పుడు అమెరికా ఎందుకు చేయని దేశంగా ఉండాలని అన్నారు. ఆ దేశాలు రహస్యంగా భూగర్భంలో పరీక్షిస్తారు వాటి గురించి ప్రపంచానికి తెలియదని చెప్పుకొచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా, కేవలం పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందని చెప్పడంలో మతలబు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో పుతిన్, జిన్‌పింగ్ చాలా కఠినాత్ములు, బలమైన నాయకులు, తీవ్రంగా పరిగణించాల్సిన వ్యక్తులు అని వ్యాఖ్యానించారు. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరింది కదా అని ఇంటర్వ్యూ చేస్తున్న జర్నలిస్టు ప్రశ్నించగా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. 'మేము చైనాని ఓ కంట కనిపెడతాం. వారు అమెరికాను ఎల్లప్పుడూ కనిపెడ్తూ ఉంటారని అన్నారు. గత 8 నెలల కాలంలో 8 యుద్ధాలను ఆపానని, భారత్, పాక్‌ల మధ్య అణుయుద్ధాన్ని నివారించానని మరోసారి వ్యాఖ్యానించారు. ఇప్పటికే ట్రంప్ మీద స్వదేశంలో తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది. విదేశాల్లో కుట్రలు చేస్తున్నారని, భారత్ లాంటి మిత్రదేశాన్ని దూరం చేసుకుంటున్నారని మండిపడు తున్నారు. ఇవేవీ ఆయన పట్టించుకోవడం లేదు. అంతెందుకు న్యూయార్క్ మేయర్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ట్రంప్ డెమొక్రాట్స్ సోషలిస్టు అభ్యర్థి జోహ్రాన్ మమ్దానిపై విమర్శలు చేశారు. అతను సోషలిస్టు కాదు, కమ్యూనిస్టు అని అన్నారు. 'మమ్దాని గెలిస్తే అధ్యక్షుడిగా నేనే నిధులు కేటాయించను. ఎందుకంటే న్యూయర్క్‌ను నడిపించేది కమ్యూనిస్టు అయినప్పుడు పంపించడం వృథా' అని అక్కసు వెళ్లగక్కారు. డెమొక్రాట్స్‌లో చెడ్డవారు, కమ్యూనిస్టులు ఉంటే నేను చెడ్డవారి పక్కనే నిలబడతానని మరో మేయర్ అభ్యర్థి క్యూమోను ఉద్దేశించి ట్రంప్ పేర్కొన్నారు. ఇలా రాజకీయంగా కూడా ట్రంప్ అమెరికాలో విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ఇదే అవకాశంగా అణ్వాయుధాలపై వ్యాఖ్యలు చేసింది. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణ్వాయు ధాలను పరీక్షిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ స్పందించింది. ఈ విషయంపై పాకిస్థాన్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి అంతర్జాతీయ మీడియాకు వివరణ ఇస్తూ.. తామెప్పుడు ఇతర దేశాల కంటే ముందుగా అణు పరీక్షలను పునరుద్ధరించబోమన్నారు. అణు పరీక్షలను నిర్వహించిన మొదటి దేశం పాక్ కాదని.. అదేవిధంగా అణు పరీక్షలను తిరిగి ప్రారంభించే మొదటి దేశంగానూ తాము ఉండబోమని స్పష్టం చేశారు. ఈ విషయంపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ సైతం స్పందించారు. బాధ్యతాయుతమైన అణ్వాయుధ దేశంగా చైనా ఎల్లప్పుడూ ఆత్మరక్షణ అణువ్యూహాన్ని సమర్థిస్తుందన్నారు. అణు పరీక్షలు నిలిపివేయాలనే విషయంలోనూ తాము అదే నిబద్ధతకు కట్టుబడి ఉంటామన్నారు. అమెరికా చేస్తున్న అణు పరీక్షలను సమర్థించుకున్న ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నా యన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. ఇప్పుడు పరిస్థితులు మారాయని ట్రంప్ అన్నారు. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణుసామర్థ్యాలను పెంచుకుంటున్న నేపథ్యంలో మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిందిగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొత్తంగా అమెరికా అణుపరీక్షల వ్యవహారం ఎలా ఉన్నా రష్యాచ,చైనాల సరసన పాక్‌ను కూడా చేర్చడం వెనక భారత్‌ను బెదరించే ధోరణిని ట్రంప్ ప్రకటించారు. ఎందుకంటే పాక్‌ను బల్లెంగా ఎగదోసే పనిలో ట్రంప్ బిజీగా ఉన్నాడని గుర్తించాలి. అందువల్ల ట్రంప్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే.

## స్థానిక కల్చర్ కనిపించేలా రైల్వే స్టేషన్ నిర్మాణాలు




**ఏలూరు,తెలంగాణ దిశ :** ఏలూరు రైల్వే స్టేషన్. పూర్తిగా ట్రెడిషనల్ లుక్ లో ఏలూరు కి దగ్గర్లోని ద్వారకా తిరుమల ఆలయ గోపురాన్ని తలపించేలా రైల్వే స్టేషన్ ను నిర్మిస్తున్నారు. "అమృత్ భారత్ స్టేషన్ " స్కీమ్ క్రింద దేశం లోని చాలా రైల్వే స్టేషన్ లను డెవలప్ చేస్తోంది కేంద్రం. ఒకప్పుడు రైల్వే స్టేషన్ అంటే గుర్తు వచ్చే పాడుబడిన భవనాలు, అపరిశుభ్రం గా ఉండే పరిసరాల స్థానం లో కోట్లు ఖర్చు పెట్టి పూర్తిగా న్యూ లుక్ ఇస్తుంది రైల్వే శాఖ. ఇప్పటికే కొన్ని స్టేషన్ లు రెడీ అయ్యాయి. మరికొన్ని స్టేషన్ ల ఆధునీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి.అయితే ఈ నిర్మాణాల సమయం లో లోకల్ కల్చర్ కు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆమధ్య పూర్తిగా డెవలప్ చేసిన సూళ్లూరు పేట రైల్వే స్టేషన్ కు దగ్గర్లోని చెంగాలమ్మ గుడి ని తలపించే ఎలివేషన్ ఇచ్చారు. ఇప్పుడు ఏలూరు స్టేషన్ కు ద్వారకా తిరుమల టెంపుల్ లుక్ ఇస్తున్నారు.ద్వారకా తిరుమల (చిన తిరుపతి ) కి వెళ్లాలంటే ఏలూరు స్టేషన్ లోనే దిగాలిఏలూరు కి దగ్గర్లోనే ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న తిరుపతి (ద్వారకా తిరుమల ) కి వెళ్లాలంటే ఎక్స్ ప్రెస్ ట్రైన్స్ ఆగేది ఏలూరు స్టేషన్ లోనే. 20 కిమీ దూరం లో ఉన్న భీమడోలు స్టేషన్ లో అన్ని రైళ్ళు ఆగవు. అందుకే ద్వారకా తిరుమల వెళ్లే భక్తులకు ఏలూరు స్టేషన్ లో దిగడమే బెస్ట్ అప్షన్ గా ఉంది. దాన్ని దృష్టిలో పెట్టుకునే ఏలూరు రైల్వే స్టేషన్ కు ఆ డివోషనల్ టచ్ ఇస్తున్నారు. ఇది పూర్తి అయితే ఏలూరుకు ఒక ఐకానిక్ బిల్డింగ్ గా మారుతుంది అంటున్నారు అక్కడి ప్రజలు.ఈ మధ్యనే ఏలూరు స్టేషన్ లో అమృత్ సంవాద్ పేరిట స్థానికుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంది సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ అధికారుల బృందం. ఆ సందర్భంగా రైళ్లకి కొన్ని అదనపు కోచ్ లను ఏర్పాటు చెయ్యాలని.. స్టేషన్ లో కొన్ని అదనపు సౌకర్యాలు పెంచాలని ప్రయాణికులు కోరారు.

# మారని పాకిస్తాన్ వక్రబుద్ధి

## వరద బాధితులకు ఎక్సపైర్ ఫుడ్


లాహోర్: పాకిస్థాన్ చిల్లర పనులకు అంతేలేకుండా పోతుంది. భారతదేశంపై నిత్యం అసత్యాలతో కూడిన వ్యాఖ్యలు చేసే పాకిస్థాన్.. తమ దేశంలో పరిస్థితులు దిగజారుతున్నా సరిచేసుకొనే ప్రయత్నం చేయడం చేయడం లేదు. పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నా.. ఉగ్రవాదులను పెంచిపోషిస్తూ భారతదేశంపై దాడులకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయితే, తాజాగా.. పాకిస్థాన్ తనకు అలవాటుగా మారిన చిల్లర పనులతో ప్రపంచ దేశాల ముందు పరువు పోగొట్టుకుంది.దిత్వా తుపాను ఇటీవల శ్రీలంకలో విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ తుపాను కారణంగా ఆ దేశం అతలాకుతలమైంది. భారీ వర్షాల కారణంగా 350మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.. వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. దాదాపు 11.18లక్షల మందిపై విపత్తు ప్రభావం పడిందని శ్రీలంక పేర్కొంది. దిత్వాతో భారీ నష్టపోయిన శ్రీలంకను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకొస్తున్నాయి. భారతదేశం కూడా శ్రీలంకకు అండగా నిలిచింది.శ్రీలంకలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో భారత ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ముమ్మరంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ఆపదలో ఉన్నవారిని రక్షిస్తున్నాయి. ఆపరేషన్ సాగర్ బంధు పేరిట శ్రీలంకలో భారత్ సహాయక చర్యలు నిర్వహిస్తోంది. అంతేకాక.. తమ వంతుగా ఆహారం, వైద్య సామగ్రి, అత్యవసర సదుపాయాలను శ్రీలంకకు అందిస్తోంది.దిత్వా తుపాను ప్రభావంతో వణుకుతున్న శ్రీలంక కు భారత్ తో పాటు పాకిస్థాన్ సాయం అందించింది. అయితే, పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సింది పోయి.. వారికి గడువు ముగిసిన వస్తువులను సాయంగా పంపించిందనే వార్తలు వస్తున్నాయి. వీటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రీలంక అధికారులు కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. పాకిస్థాన్ హైకమిషన్ సోషల్ మీడియాలో స్వయంగా పంచుకున్న కొలంబోకు వెళ్లే సహాయ ప్యాకేజీలపై గడువు తేదీ ఇప్పటికే ముగిసినట్లుగా ఉంది. దీంతో పాకిస్థాన్ తీరుపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీలంకకు సాయంగా ఆహారం, ఔషదాలను పాకిస్థాన్ పంపించింది. ఇవి కొలంబోకు చేరుకున్న విషయాన్ని తెలయజేస్తూ శ్రీలంకకు పాకిస్థాన్ ఇప్పుడు ఎప్పుడూ అండగా ఉంటుంది అని ముద్రించిన ప్యాకెట్లను శ్రీలంకలోని పాకిస్థాన్ హై కమిషన్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఆ ప్యాకెట్లపై గడువు తేదీ 2024 అక్టోబర్ లోనే ముగిసినట్లు తెలిసింది. వీటిని గమనించిన శ్రీలంక అధికారులు.. ఈ విషయాన్ని పాకిస్థాన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. పాకిస్థాన్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పాకిస్థాన్ పొరుగుదేశాలకు అందించే సహాయంలోనూ చిల్లర పనులకు పాల్పడటంతో ప్రపంచ దేశాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# మాట నెగ్గించుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**నల్గొండ,తెలంగాణ దిశ :** మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మద్యం షాపుల నిర్వహణపై తనదైన శైలిలో కొన్ని షరతులు విధించిన సంగతి తెలిసిందే. ఊరి చివరనే మద్యం షాపులు, మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే అమ్మకాలు, పర్మిట్ రూములకు సాయంత్రం 6 గంటల తర్వాతే అనుమతి వంటి సూచనలు చేశారు. తాజాగా మద్యం దుకా ణాలు గెలుచుకున్న షాపు యజమానులు.. ఇప్పుడు వాటిని అమలు చేస్తున్నారు. దీంతో స్థానికులు ఎమ్మెల్యే మాట నెగ్గిందని చర్చించుకుం టున్నారు. అన్ని చోట్లా ఇలానే ఉంటే బాగుంటుందని అభిప్రాయపడు తున్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. నిత్యం ఏదో ఒక అంశం మీద స్పందిస్తూ వార్తల్లో నిలుస్తుంటారు. ఈక్రమంలో గతంలో మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. వైన్ షాపులు దక్కించుకున్న వారు.. గ్రామానికి చివర మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలని.. అలానే ఉదయం నుంచే వైన్స్ తెరవద్దని.. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే మద్యం అమ్మకాలు ప్రారంభించాలని సూచించారు. దీనితో పాటుగా.. అసలు పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వొద్దని.. ఒకవేళ ఇవ్వాల్సి వస్తే.. సాయంత్రం ఆరు గంటల తర్వాతే వాటిల్లోకి అనుమతివ్వాలని సూచించిన సంగతి తెలిసిందే. దీనిపై అప్పట్లో పెద్ద గందరగోళమే చెలరేగింది. కానీ ఈ అంశంలో రాజగోపాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారు. మద్యం షాపుల నిర్వహణలో ఆయన సూచనలు అమలు చేస్తున్నారు దుకాణాదారులుమునుగోడు నియోజకవర్గంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న వైన్స్ యజమానులు.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు ఊరి బయటే మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు. అలానే ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే మద్యం విక్రయాలు మొదలుపెడుతున్నారు. సాయంత్రం 6 గంటలకు పర్మిట్‌రూంలోకి అనుమతి ఇస్తున్నారు. దీంతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారని కామెంట్ చేస్తున్నారు స్థానికులు. అన్ని గ్రామాల్లో ఇదే అనుసరిస్తే.. చాలా బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునే సమయంలోనే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. మునుగోడు నియోజకవర్గంలోని మద్యం దుకాణాల యజమానులతో కీలక భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మద్యం షాపు ఓనర్స్‌కు కీలక సూచనలు చేశారు. బెల్ట్ షాపులు నిర్వహించొద్దని, సిండికేట్ ఏర్పడకూడదని.. ఊరి చివరే మద్యం అమ్మకాలు జరపాలని.. అలానే పర్మిట్‌రూంలకు పర్మిషన్ ఇవ్వొద్దని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వారికి సూచించిన సంగతి తెలిసిందే.అనంతరం మద్యం దుకాణాలు దక్కించుకున్న యజమానులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. హైదరాబాద్‌లోని తన నివాసంలో ప్రత్యేక భేటీ నిర్వహించారు. ఆయన పెట్టిన కండీషన్లకు మద్యం దుకాణాదారులు, వ్యాపారులు ఆమోదం తెలిపారు. ఇందు లో భాగంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఊరి బయటే మద్యం షాపులను ఏర్పాటు చేయగా.. తాజాగా సోమవారం వాటిని ప్రారంభించారు. అలానే ఎమ్మెల్యే సూచించన ట్లుగానే మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతనే మద్యం విక్రయాలు ప్రారంభించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సౌదీలో నివసించే కేరళ వ్యక్తికి జాక్‌పాట్



సౌదీ అరేబియాలో నివసిస్తున్న మరో భారతీయుడిని అదృష్టం వరించింది. కేరళకు చెందిన పీవీ రాజన్, అబుదాబిలో నిర్వహించిన 'బిగ్ టికెట్' లక్కీ డ్రాలో ఏకంగా 25 మిలియన్ దిర్హామ్‌లు (భారత కరెన్సీలో సుమారు రూ.61.37 కోట్లు) గెలుచుకున్నారు. 15 సంవత్సరాలుగా లాటరీ టికెట్లు కొనుగోలు చేస్తున్న ఆయనకు ఎట్టకేలకు ఈ భారీ జాక్‌పాట్ తగిలింది. వివరాల్లోకి వెళ్తే, పీవీ రాజన్ నవంబర్ 9న 282824 నంబర్‌తో లాటరీ టికెట్‌ను కొనుగోలు చేశారు. తాజాగా నిర్వహించిన సిరీస్ 281 డ్రాలో ఆయన టికెట్‌కే మొదటి బహుమతి లభించింది. లాటరీ నిర్వాహకులు ఫోన్ చేసి ఈ శుభవార్తను అందించగా రాజన్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తనకు చాలా సంతోషంగా ఉందని, ఈ ప్రైజ్ మనీని తాను ఒక్కడినే వుంచుకోనని, తన 15 మంది సహోద్యోగులతో

## అబుదాబి బిగ్ టికెట్ డ్రాలో రూ.61 కోట్ల గెలుపు

## 15 ఏళ్లుగా లాటరీ టికెట్లు కొంటున్న పీవీ రాజన్

సమానంగా పంచుకుంటానని ఆయన ఉదారంగా ప్రకటించారు. గత సిరీస్ విజేత, మరో భారతీయుడైన శరవణన్ చేతుల మీదుగా ఈ డ్రా తీయడం విశేషం. ఇదే డ్రాలో మరో 10 మంది కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. వీరికి తలా 10,000 దిర్హామ్‌లు (రూ.2.45 లక్షలు) లభించగా, వారిలోనూ ముగ్గురు భారతీయులు ఉండటం గమనార్హం. గల్ఫ్ దేశాల్లో భారతీయులకు లాటరీ తగలడం అన్నది ఇటీవల సాధారణమైపోయింది.

## సైబర్ నేరగాళ్ల షాక్
## పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లు హ్యాక్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ పోలీసులకు సైబర్ నేరగాళ్లు షాకిచ్చారు. ఇటీవలే హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన సైబర్ క్రిమినల్స్.. తాజాగా రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లను పనిచేయకుండా చేశారు. దీంతో గద పది రోజులుగా రెండు కమిషనరేట్ల వెబ్‌సైట్లు పూర్తిగా నిలిచిపోయాయి. వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమాని స్తున్నారు. వెబ్‌సైట్లను క్లిక్ చేస్తే అధికారిక సమాచారానికి బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. రెండు కమిషనరేట్ల పోలీస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ÷ర్‌వాల్స్ ఆడిట్ చేస్తున్నారు.

# 40,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక యువత ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో తాము అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 60,000 ఉద్యోగాలు ఇచ్చామని, ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. త్వరలోనే మరో 40,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పారు. మరోవైపు, వైద్యారోగ్యశాఖలో 7,267 పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని కాంగ్రెస్ సర్కారు చెప్పింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఈ శాఖలో 9,203 పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వైద్యరంగంలో సాధించిన ప్రగతిపై సర్కారు విడుదల చేసిన నివేదికలో ఈ వివరాలు తెలిపింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు వెల్లడించింది. ఇందులో కొత్తగా 163 రకాల చికిత్సలను చేర్చినట్లు వివరించింది.

ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల సంఖ్యను పెంచుతున్నామని చెప్పింది. తెలంగాణలో కొత్తగా 9 ప్రభుత్వ వైద్య కాలేజీలను ఏర్పాటు చేశామని, దీంతో అదనంగా 450 ఎంబీబీఎస్ సీట్లు వచ్చాయని పేర్కొంది. 16 కొత్త నర్సింగ్ కళాశాలల వల్ల తెలంగాణలో వాటి సంఖ్య 37కు చేరిందని చెప్పింది. రెండేళ్లలో 28 పారామెడికల్ కళాశాలలను సర్కారు ప్రారంభించినట్లు తెలిపింది.

త్వరలో ఈ పోస్టుల భర్తీ: 1,623 స్పెషలిస్టు డాక్టర్లు, 607 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 48 డెంటల్ డాక్టర్లు, 2,322 స్టాఫ్‌నర్స్‌లు, 732 ఫార్మసిస్టులు, 1,931 మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్(మహిళ), నాలుగు స్పీచ్ పాథాలజిస్టు.

# సినిమా..

## తారాపథంలో తిరుగులేని విజయాలు



కథానాయికలు రష్మిక మందన్న, రుక్మిణి వసంత్ ఈ ఏడాది అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. సినిమాలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారాన్ని, రేటింగ్స్‌ను అందిస్తూ సినీ ప్రేమికుల అభిమానాన్ని పొందిన ఇంటర్నెట్ మూవీ డేటాబేస్ (ఐఎండీబీ) సంస్థ ఈ ఏడాది భారతీయ సినిమాలో వివిధ కేటగిరీలలో అత్యంత ప్రజాదరణ పొందిన నటీనటులు, దర్శకుల జాబితాను విడుదల చేసింది. ఇందులో రష్మిక మందన్న, రుక్మిణి వసంత్ చోటు సంపాదించారు. రష్మిక మందన్న ఈ ఏడాది తిరుగులేని విజయాలను సాధించింది. ఆమె నటించిన 'ఛావా' 'థామా' 'కుబేర' 'గర్ల్‌ఫ్రెండ్' చిత్రాలు ప్రేక్షకాదరణ పొందాయి. ఇక రుక్మిణి వసంత్ 'కాంతార చాప్టర్-1'తో దేశవ్యాప్తంగా పాపులర్ అయింది. దీనితో పాటు 'ఏస్' 'మదరాసి' చిత్రాలు సైతం ఈ భామకు మంచి గుర్తింపును తెచ్చాయి. ఇక ఐఎండీబీ జాబితాలో హిందీ చిత్రం 'సైయారా' జోడీ అహాన్ పాండే,అనీత్ పడ్డా తొలి రెండుస్థానాలను కైవసం చేసుకున్నారు. 40కోట్ల బడ్జెట్‌తో తీసిన 'సైయారా' బాక్సాఫీస్ వద్ద 400కోట్లకుపైగా వసూళ్లనుసాధించడం విశేషం.'కూలీ' చిత్రంలోఅతిథి పాత్రలో మెరిసిన అమీర్‌ఖాన్ మోస్ట్‌పాపులర్ యాక్టర్స్ జాబితాలో మూడో స్థానంలో నిలిచారు. దర్శకులు మోహిత్ సూరి (సయారా), లోకేష్ కనకరాజ్ (కూలీ), అనురాగ్‌కశ్యప్ (నిశాంచి, బందర్) అత్యంత ప్రజాదరణ పొందిన దర్శకులుగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు.

## నాగబంధం క్లైమాక్స్ కోసమే అన్ని కోట్లా..?



టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు తెరకెక్కించి వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్‌గా నిలిచిన వారిలో ఒకరు అభిషేక్ నామా. డెవిల్ తర్వాత ఈ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్ నుంచి వస్తున్న చిత్రం నాగబంధం. అడ్వెంచరస్ మైథలాజికల్ డ్రామా నేపథ్యంలో పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ్ ఆలయాల్లో గుప్త నిధుల ఆవిష్కరణల స్ఫూర్తిగా వస్తోన్న ఈ చిత్రంలో పెదకాపు సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన విరాట్ కర్ణ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ మూవీ క్లైమాక్స్ ఇదివరకెన్నడూ లేని విధంగా చిత్రీకరిస్తున్నారట. తాజా టాక్ ప్రకారం ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ రామానాయుడు స్టూడియోస్‌లో నిర్మించిన అద్భుతమైన మైథలాజికల్ సెట్‌లో క్లైమాక్స్‌ను షూట్ చేస్తున్నారు. ఈ సీక్వెన్స్ కోసం ఏకంగా రూ. 20కోట్లు ఖర్చు చేస్తున్నారంటే విజువల్స్ ఏరేంజ్‌లో ఉండబోతున్నాయో అర్థం చేసుకోవచ్చు. గ్లోబల్ యాక్షన్ అడ్వెంచరస్ కొరియోగ్రఫర్‌ఈ హై ఆక్టేన్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నట్టు సమా చారం. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నభానటేశ్, ఐశ్వర్య మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, నిక్ స్టూడియోస్,తారక్ సినిమాస్ బ్యానర్లపై అభిషేక్ నామా, కిశోర్ అన్నపురెడ్డి,లక్ష్మి ఐరాసం యుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్ స్టోరీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్తను షేర్‌చేశారు మేకర్స్.నాగబంధం చిత్రాన్ని 2026లో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేయను ండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సిఉంది.

## నారీ నారీ వాష్ రూమ్ వార్ హైలైట్



రెండు జంటలు.. వారి మధ్య మకతిక ప్రేమకథలతో బాలీవుడ్ లో చాలా సినిమాలొచ్చాయి. హిందీ చిత్రసీమ స్ఫూర్తితో తెలుగులోను కొన్ని సినిమాలు తెరకెక్కించి దర్శకులు ఘన విజయం సాధించారు. అమ్మాయిఅబ్బాయి, ఆమధ్యలో ప్రవేశించే మరోఅమ్మాయి లేదా అబ్బాయి కథల్లో ఎప్పుడూ రొమాన్స్, కామెడీ హైలైట్ గానిలుస్తాయి. అలాంటి కథతోనే వచ్చింది సన్నీ సంస్కారికి తులసి కుమారి. ఈ చిత్రంలో యువతరం కథానాయకుడు వరుణ్ ధావన్-జాన్వీ- సన్యా మల్హోత్రా,రోహిత్ సరాఫ్..వీళ్ల మధ్యలో ప్రేమకథలు ఇంట్రెస్టింగ్ గానే ఉన్నా కానీ, కథ, కథనంలో కొత్తదనం లేకపోవడం అప్పటికే చూసేసిన ఫార్ములాతో సినిమాని నడిపించడంతో ఇది అంతంత మాత్రంగానే ఆ డుతోంది. ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు.

అయి తే ఈ చిత్రంలో జాన్వీ కపూర్-సన్యా మల్హోత్ర ఒకరితో ఒకరు పోటీపడి నటించిన బాత్రూమ్ సీక్వెన్స్ సోషల్ మీడియాల్లో వైరల్ గా మారింది. ఒకరినొకరు డామినేట్ చేసేందుకు పోటీపడే భామలుగా ఇద్దరినటనా ఆకట్టుకుంది.. ఇలాంటి లైటర్ వెయిన్ ఎలిమెంట్స్ సినిమాకిప్లస్ అయినా కానీ ఇప్పుడున్న యువతరం ఇంకా ఏదో కావాలనికోరుకుంటారు. కానీదానిని ఇవ్వడంలో దర్శకుడు సఫలం కాలేదనివిశ్లేషణలు వెలువడుతున్నాయి. అమ్మాయి- అబ్బాయి మధ్య చిగురించే ప్రేమ,మధ్యలో ప్రవేశించే ఇతరులతో ఆకర్షణలు వెరసి నేటి జెన్ జెడ్ ప్రే మల్లో కన్ఫ్యూజన్ ని తెరపై చూపించారు.

ఈ చిత్రంలో సన్యా మల్హోత్రా, రోహిత్ సరాఫ్ ల నేచురల్ పెర్ఫామెన్స్ ప్రధాన ఆకర్షణ? ఇదొక టైమ్ పాస్ మూవీ. జాన్వీ ఇటీవలి కాలంలో ప్రయోగాత్మక సినిమాల్లో నటిస్తూనే, ఇలాంటి రొమాంటిక్ కామెడీల్లోను నటిస్తోంది. మునుముందు తెలుగులో -పెద్ది సినిమాతో అలరించనుంది. వరుణ్ ధావన్ భేధియా-2 లాంటి వైవిధ్యమైన చిత్రం చేస్తూనే, ఇప్పుడు రొమాంటిక్ కామెడీలను వదిలి పెట్టడం లేదు.

## మెగాస్టార్-విక్టరీ కాంబో మ్యాజిక్





మెగాస్టార్ చిరంజీవి -అనీల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న భారీ ఫ్యాన్ ఎంటర్టైనర్ 'మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతి 2026కు సిద్ధమవుతోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుస్మిత కొణిదల నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా విడుదలైన పోస్టర్లు, 'మీసాల పిల్ల' సాంగ్ సోషల్ మీడియాలో భారీ సెన్సేషన్ సృష్టించాయి. ఈ సినిమాలో మెగాస్టార్ సరసన నయనతార నటిస్తుండగా, మరో స్పెషల్ ఆకర్షణగా విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపిస్తున్నారు.

కేవలం క్యామియో మాత్రమే కాదు%శొ% చిరుతో కలిసి ఒక మాస్ సాంగ్‌లో స్టెప్స్ వేసిన వెంకీ పాత్ర సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అయితే మాస్ సాంగ్ షూట్ ముగిసిన వెంటనే వెంకటేష్ తన పాత్రకు సంబంధించిన మొత్తం షూట్ పూర్తయ్యిందని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో .. "మన శంకర వరప్రసాద్ గారు చిత్రంలో నా పాత్ర షూటింగ్ ముగిసింది. ఇది అద్భుతమైన అనుభవం! నాకు ఇష్టమైన మెగాస్టార్ చిరంజీవితో కలిసి పనిచేయడం ఎంతో ఆనందం. ఈ సినిమా ఎన్నో అందమైన జ్ఞాపకాలను మిగిల్చింది. మమ్మల్ని ఇలా ఒకే ఫ్రేమ్‌లోకి తీసుకువచ్చిన అనిల్ రావిపూడికి ప్రత్యేక ధన్యవాదాలు. 2026 సంక్రాంతిని మీ అందరితో థియేటర్లలో సెలబ్రేట్ చేయడానికి ఎదురు చూడలేకపోతున్నాను అని రాసుకొచ్చారు.

వెంకీ ట్వీట్‌కి స్పందించిన చిరంజీవి.. "మై డియర్ బ్రదర్ వెంకీ%శొ% మనం కలిసి పనిచేసిన పది రోజులు అద్భుతంగా గడిచాయి. మీ ప్రెజెన్స్ ఎనర్జీని, సంతోషాన్ని తీసుకొచ్చింది. 'మన శంకర వరప్రసాద్ గారు'కి మీరు ప్రత్యేక టచ్ ఇచ్చారు. ప్రతిక్షణాన్ని ఆస్వాదించాను." అని అన్నారు. చిరు-వెంకీ పరస్పరం ప్రేమ,

గౌరవం పంచుకుంటూ చేసిన పోస్టులు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇద్దరు స్టార్ హీరోలు ఒకే స్క్రీన్‌పై కనిపించబోతుండటంతో అభిమానుల్లో క్రేజ్ మరింత పెరిగింది. మెగాస్టార్%-%విక్టరీ కాంబో మ్యాజిక్ ఎలా ఉంటుందో చూడాలంటే వచ్చే ఏడాది సంక్రాంతి వరకు ఆగాల్సిందే.

## 150 కోట్ల నుంచి 300 కోట్లకు..

## పెళ్లితో పీక్‌లో స్టార్ కపుల్



స్టార్ లైఫ్ లో సెటిలయ్యాడా లేదా ఎలా చెప్పగలం. అతడి సక్సెస్ రేటు- ఫ్యాన్ ఫాలోయింగ్, సొంత గృహాలు- హోదా, పారితోషికం, లగ్జరీ కార్లు, వ్యాపారాల్లో పెట్టుబడులు, భవిష్యత్ కమిట్ మెంట్లు.. ఇవన్నీ చూడాలి. ఆ రకంగా చూస్తే, ఇప్పుడు విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న అలయెన్స్ లైఫ్ లో ఫుల్ గా సెటిలైనట్టేనని ఫైనాన్షియల్ ఎక్స్ పర్ట్స్ అంచనా వేస్తున్నారు. ఈ జంట నికర ఆస్తుల విలువ సుమారు 150 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. విజయ్ దేవరకొండ ఒక్కో సినిమాకి 15 కోట్ల మేర పారితోషికం అందుకుంటుంటే, రష్మిక మందన్న ఏడాదికి నాలు గైదు సినిమాల్లో నటించేస్తూ ఏకంగా ఒక్కో సినిమాకి 4 నుంచి 12 కోట్ల వరకూ అం దు కుంటోంది. బాలీవుడ్ లో సికందర్ సినిమాలో నటించినందుకు 13 కోట్లు అందుకుందని సమాచారం ఉంది. పుష్ప 2 కోసం 10 కోట్లు అందుకున్న రష్మిక తదుపరి బాలీవుడ్ చిత్రాలకు భారీ మొత్తంలో పారితోషికాలు అందుకుంటోంది. విజయ్ కి జూబ్లీహిల్స్ లో 15 కోట్ల ఖరీదైన సొంత ఇల్లు ఉంది. అలాగే ఖరీదైన కార్లు అతడి సొంతం.రూ.65 -68 లక్షల విలువైన బీ ఎండబ్ల్యూ 5 సిరీస్, రూ.75 లక్షల విలువైన ఫోర్డ్ ము స్తాంగ్, రూ.64 లక్షల విలువైన రేంజ్ రోవర్ , రూ.85 లక్షల విలువైన వోల్వో %శజ%90 ఉన్నాయి. దేవరకొండ నికర ఆస్తుల విలువ సుమారు 70 కోట్ల వరకూ ఉంటుందని ఒక అంచనా. బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌కు రూ.1 కోటి, ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌కు దాదాపు రూ.40 లక్షలు సంపాదిస్తాడు. అతడు రౌడీ బ్రాండ్ దుస్తులను యూత్ లో బాగా ఎక్కించాడు. అతడికి ఇది కూడా ఒక ప్రధాన ఆదాయవనరుగా మారింది. రష్మిక మందన్న నికర ఆస్తుల విలువ సుమారు 66 కోట్లు. ఈ బ్యూటీకి బెంగళూ రులోరూ. 8 కోట్ల విలువైన విలాసవంతమైన ఇల్లు, ముంబై, గోవా, కూర్గ్ (స్వస్థలం), హైదరాబాద్ (మెట్టినిల్లు)లలో ఆస్తులు ఉన్నాయి. ఖరీదైన కార్లు తన గ్యారేజీలో ఉన్నాయి. ఆడి క్యూ3, రేంజ్ రోవర్ స్పోర్ట్, టయోటా ఇన్నోవా, హ్యుందాయ్ క్రెటా, మెర్సిడెస్-బెంజ్ సి-క్లాస్ కార్లను తన సొంతం చేసుకుంది. విజయ్ - రష్మిక ఔటిం గుల కోసం ఖర్చు లక్షల్లోనే ఉంటుంది. ఈ జంట నిశ్చితార్థం సైలె ంట్ గా కానిచ్చేసి, ఫిబ్రవరిలో మనువాడేందుకు అద్భుతమైన డెస్టినే షన్ వెడ్డింగ్ వెతుకుతున్నారని కథనాలొస్తున్నాయి. దాదాపు 150 కోట్ల నికర ఆస్తులు ఉన్న ఈ జంట, తమ ఆదాయాన్ని నాలుగై దేళ్లలోనే డబుల్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215